

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 235 | పేజీలు 15 | వెల 4/- | ఆదివారం 10 ఆగష్టు 2025




# గిరిపుత్రుల చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్!



- అవకాశమే అద్భుతాలకు ద్వారం
- సహజ నైపుణ్యానికి జీవం గిరిజనులు
- వృద్ధి, విద్య, వైద్యం.. గిరిజనుల జీవితంలో వెలుగు!
- లక్ష ఎకరాల్లో గిరిజన కాఫీ విస్తరణ
- అరకు-లంబసింగి... టూరిజం ట్రైబల్ బ్రాండ్‌లు
- ప్రతి ఊరికి రోడ్డు, ప్రతి ఇంటికి వెలుగు!
- వెనుకబడినవారికి ముందుండే మార్గదర్శనం!
- 54 వేల గిరిజన గృహాలు.. అభివృద్ధికి అడుగంట
- రూ.482 కోట్లతో 5 మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు
- అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సభలో సీఎం చంద్రబాబు

ఆదివాసీ అభివృద్ధి లేకుండా రాష్ట్ర అభివృద్ధి అసాధ్యం" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సహజ సామర్థ్యం, సృజనాత్మకత ఉన్న గిరిజనులు అవకాశాలిస్తే అద్భుతాలు సాధిస్తారని, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసమే కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. కాఫీ తోటల విస్తరణ, పర్యాటక ప్రోత్సాహం, ఉచిత విద్యుత్, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు, లక్షల ఇళ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాల ద్వారా గిరిజన జీవితాలలో వెలుగు నింపేందుకు సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రద్దయిన జీవో 3కు బదులుగా న్యాయసమ్మతమైన ప్రత్యామ్నాయాల ద్వారా గిరిజనుల హక్కులు కాపాడతామని పునరుద్ఘాటించారు.

## రాఖీ పండుగ రోజు ఆడబిడ్డలకు ఇళ్లపట్టాలు

## ఎంతో సంతృప్తిని ఇచ్చింది

- వర్చువల్‌గా పట్టాల పంపిణీలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- 2029 నాటికి అందరికీ సొంతింటి కలను నిజం చేస్తాం
- దశాబ్దాల కలలకు ముగింపు, న్యాయం లభించింది
- పేదల కోసం సూపర్ సిక్స్, ఉచిత ప్రయాణాలు, పింఛన్లు
- నారాయణ చొరవతో నెల్లూరులో వందల మందికి పట్టాలు

సత్వర న్యాయంలో

## ఏపీ నెంబర్ 1 కావటమే లక్ష్యం

- రాష్ట్ర ప్రజలకు భరోసా ఇస్తూ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్
- ఇండియా జస్టిస్ రిపోర్ట్‌కి ఏపీ గర్వకారణం
- కూటమి పాలనకు న్యాయ రంగంలో ప్రశంసలు
- చట్టబద్ధ పాలనకు ప్రజలకు సీఎం భరోసా
- 6.32 స్కోర్‌తో దేశంలో రెండో స్థానంలో ఏపీ
- జగన్ పాలనలో పడిపోయిన ర్యాంకింగ్‌కు మళ్లీ లిఫ్ట్

# అరకు కాఫీకి గ్లోబల్ బ్రాండ్ బూస్ట్!



- టాటాతో జీసీసీ ఒప్పందం
- సీఎం చంద్రబాబు సమక్షంలో 21 అవగాహనా ఒప్పందాలు
- ఐటీసీతో కాఫీ సాగు విస్తరణ
- హోమ్ స్టేలకు ఓయో మద్దతు
- గిరిజన ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్
- డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు ప్రోత్సాహం

# మీ రక్షణ బంధమే నా బలం!

- మంత్రిగా లోకేష్ భావోద్వేగం

- మంగళగిరి మహిళలే నా అక్కాచెల్లెళ్లు
- మీ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని నెం.1గా చేస్తాను
- రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి నివాసంలో హృద్య సన్నివేశం
- మహిళల రాఖీలతో కొండంత బలమొచ్చింది
- మీ నమ్మకానికి తగిన నాయకుడిగా నిలవడం నా బాధ్యత: మంత్రి లోకేష్






# గిరిపుత్రుల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి

- **అవకాశమే అద్భుతాలకు ద్వారం**
- **సహజ నైపుణ్యానికి జీవం గిరిజనులు**
- **వృద్ధి, విద్య, వైద్యం.. గిరిజనుల జీవితంలో వెలుగు!"**
- **లక్ష ఎకరాల్లో గిరిజన కాఫీ విస్తరణ**
- **అరకు-లంబసింగి... టూరిజం ట్రైబల్ బ్రాండ్‌లు**
- **వెనుకబడినవారికి ముందుండే మార్గదర్శనం!**
- **54 వేల గిరిజన గృహాలు.. అభివృద్ధికి అడుగంట**
- **రూ.482 కోట్లతో 5 మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు**
- **అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సభలో సీఎం చంద్రబాబు**

**పాడేరు, ఆగస్టు 9(ఎల్లో సింగం):** ఆదివాసీలు అన్ని విధాలా అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని గిరి పుత్రుల్లో మరింత చైతన్యం తీసుకురాగలిగితే అభివృద్ధికి ఢోకా ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టగా దాన్ని తాను కొనసాగిస్తున్నానని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేందుకు గతంలో తాము జీవో నెంబర్ 3 తీసుకొస్తే గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఆ జీవోలు రద్దయ్యాయని, రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు చేస్తామన్నారు. అల్లూరి జిల్లా పాడేరు మండలం వంజంగిలో శనివారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. వంజంగిలో వనదేవత మోదకొండమ్మ ఆలయాన్ని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. అనంతరం గ్రామ సమీపంలో కాఫీ తోటలను పరిశీలించి, గిరిజన సంప్రదాయ వేడుకలను తిలకించారు. ఆదివాసీ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. టూరిజం అభివృద్ధిపై తీసుకుంటున్న చర్యలు, ప్రాజెక్టుల వివరాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

### గిరిపుత్రుల మధ్య ఉండటం సంతోషాన్నిస్తోంది

'ఈ రోజు రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. అంతర్జాతీయ గిరిజన దినోత్సవం%శా%అన్నా చెల్లెళ్ల అనుబంధం చాటే రాఖీ పండుగ. ఇలాంటి పవిత్రమైన రోజున పాడేరులో ఇలా గిరిపుత్రులు మధ్యలో ఉండటం నాకు సంతోషాన్నిస్తోంది. పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే లక్ష్యంతో కష్టపడుతున్నాను. గతంలో పాడేరు రావాలనుకున్నా వాతావరణం అనుకూలించక రాలేకపోయాను. ఏజెన్సీ అంటే దేవుడు సృష్టించిన అద్భుతం. ఇక్కడికి వస్తున్న సమయంలో కొండలు, పచ్చటి వాతావరణం చూశాను. మళ్లీ జన్మ ఉంటే ఇక్కడ పుట్టాలని ఉంది. విత్తన పండుగలు, సంక్రాంతి వరకూ ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడంతో అనేక ఇబ్బందులు వచ్చాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు... దాన్ని నేను కొనసాగిస్తున్నాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

### ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్

'గిరిజనుల సంక్షేమంతో పాటు ఆ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. గతంలో ఐఎఎస్ అధికారులను ప్రాజెక్ట్ ఆఫీసర్లుగా నియమించి ఐటీడీఏలను బలోపేతం చేశాం. రాష్ట్రంలో ఎస్టీలు 28.32 లక్షలు కాగా అందులో సుమారు 8.41 లక్షలు గిరిజన కుటుంబాలు ఉన్నాయి. 3,77,051 మంది గిరిజనులకు ప్రతినెలా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తున్నాం. పక్క రాష్ట్రాలు చత్తీస్గడ్, ఒడిశాలో ఎంత పెన్షన్ ఇస్తున్నారో ఒకసారి గమనించండి. గిరిజనులకు పింఛన్ల కోసమే ఏడాదికి రూ.1,595 కోట్లు ఖర్చు చేస్తున్నాం... ఇదీ గిరిజనుల సంక్షేమంపై మా చిత్తశుద్ధి. 4.82 లక్షల గిరిజనుల గృహాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాం. త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ఉచితంగా ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుడతాం' అని సీఎం హామీ ఇచ్చారు.

### మట్టిలో మాణిక్యాలు గిరి పుత్రులు

'మన గిరిజన బిడ్డలు మట్టిలో మాణిక్యాలు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని నమ్మాను. తల్లికి వందనం పథకం ద్వారా 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న 4,86,803 మంది గిరిజన విద్యార్థులకు రూ.642 కోట్లు తల్లుల ఖాతాలో వేశాం. ఏజెన్సీ పరిధిలోని స్కూళ్లు, కాలేజీల్లో చదువుతున్న 1,76,796 మంది గిరిజన విద్యార్థులు కోసం ఏడాదికి రూ.1,337 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గిరిజన యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, హస్తకళల తయారీ, ఈ-కామర్స్ విక్రయాలపై శిక్షణ ఇస్తున్నాం. నిన్ననే విద్యాశాఖ మంత్రి 373 నూతన భవనాల నిర్మాణానికి రూ.45 కోట్లు విడుదల చేశారు' అని సీఎం చంద్రబాబు వివరించారు.

### గిరిజన ప్రాంతాల్లో మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రులు

'ఆదివాసీల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది. గిరిజన గ్రామాల్లో వైద్యానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. 1,487 మంది సికిల్ సెల్ రోగులకు నెలకు రూ.10,000 పింఛన్ ఇస్తున్నాం. గర్భిణీలకు పోషకాహార ప్యాకేజీలు, రవాణా సదుపాయం అందిస్తున్నాం. డోలీ మోతలు లేకుండా 76 బర్త్ వెయిటింగ్ హాల్స్ బలోపేతం చేశాం. 35 కొత్త భవనాలు నిర్మాణంలో ఉండగా 15 మరమ్మతులు చేస్తున్నాం. 122 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశాం. రూ.482 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### అరకు కాఫీ అంటే ఒక బ్రాండ్

'అరకు కాఫీ ప్రపంచవ్యాప్తం కావాలి. అరకు కాఫీ నేను ప్రమోట్ చేసిన బ్రాండ్. ప్యారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేశాం. పాడేరు ఏజెన్సీలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు అవుతోంది. దీనిపై 2.46 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. మరో లక్ష ఎకరాల్లో కొత్తగా కాఫీ తోటలు పెంచాలని ప్రయత్నం చేస్తున్నాం. అలాగే 1.80 లక్షల ఎకరాల్లో చెర్రీ సాగు చేసి 90,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నారు. మన గిరిజన రైతన్నలు మామిడి, సపోటా, జీడిపప్పు, పనస, నేరేడు, నిమ్మ, సీతాఫలమే కాదు కుంకుమవంటి పంటలు సాగుచేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒకప్పుడు ఏజెన్సీ అంటే గంజాయి ప్రాంతమని చెడుగా భావించేవారు. గత ప్రభుత్వం స్వచ్ఛమైన ఏజెన్సీలను కలుషితం చేసింది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఏజెన్సీలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా గంజాయి మాట వినపడటంలేదు' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### రోడ్ల నిర్మాణంతో గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం

'ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు నిర్మించి గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం. నేషనల్ హైవే సంస్థ ఆధ్వర్యంలో ఏడాదిలో రూ.200 కోట్లతో 203 గిరిజన గ్రామాలకు 269 కి.మీ. మేర బీటీ రోడ్లు వేశాం. ప్రస్తుతం గిరిజన జిల్లాల మీదుగా 515 కి.మీ. పొడవున రూ.8,570 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. వీటిలో పాడేరు-గొండిగూడ, కొయ్యూరు-చాప్రతిపాలెం, చింతపల్లి, రంపచోడవరం-కొయ్యూరు ఎన్‌హెచ్-516ఈ విస్తరణ పనులు, రాయపూర్-విశాఖపట్నం సెక్షన్ ఎన్‌హెచ్-130సిడి, భద్రాచలం-కుంట ఎన్‌హెచ్-30 సెక్షన్, లంబసింగి-పాడేరు, చింతూరు-మోటు సెక్షన్లు, పాడేరు బైపాస్, కొత్త ఫ్లై ఓవర్లు ఉన్నాయి' అని సీఎం తెలిపారు.

### విజయవాడ, తిరుపతి, విశాఖలో స్టడీ సర్కిళ్లు

'పోటీ పరీక్షలకు ఎస్టీ విద్యార్థులను సిద్ధం చేయడానికి రూ.4.5 కోట్లు ఖర్చు చేస్తున్నాం. విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తున్నాం. రూ.150 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలు వసతి గృహాలుగా మార్చుతున్నాం. రూ.64 కోట్ల వ్యయంతో ఐటీడీ పాడేరులో 418 పాఠశాల భవనాల నిర్మాణాలు చేపట్టాం. పాడేరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీతో పాటు ఆస్పత్రి నిర్మాణం చేపట్టాం. ఐటీడీఏ రంపచోడవరంలోని వై రామవరం మండలాన్ని పరిపాలనా సౌలభ్యం కోసం 2 మండలాలుగా విభజించాలని నిర్ణయం తీసుకున్నాం. వీటితో పాటు రూ.50 కోట్లతో సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్‌పురం, శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నాం. త్వరలోనే వీటిని పూర్తి చేసి గిరిజనులకు అందుబాటులోకి తెస్తాం.' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### ఎన్ని ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ హామీల అమలు

'ఆర్థిక సమస్యలు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. మా గిరిజన ఆడబిడ్డలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేయవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ఏజెన్సీలో 7 క్యాంటీన్ల ద్వారా భోజనం అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ నెలాఖరున మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల నియమాకం భర్తీచేస్తాం. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకున్నాం. ఈ పెట్టుబడుల ద్వారా 9 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి రూ.లక్ష ఆదాయం వచ్చేలా చేస్తాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

### గిరిజన యూనివర్సిటీని పూర్తి చేస్తాం

1483 గిరిజన హ్యాబిటేషన్లకు రూ.2,850 కోట్ల వ్యయంతో గ్రామీణ సడక్ యోజన కింద ప్రతి ఊరికి రోడ్డు వేస్తాం. రూ.1938 కోట్ల వ్యయంతో ఐటీడీఏలో గిరిజనుల ఆదాయం పెంచే మార్గాలు చూపిస్తాం. రూ.8575 కోట్లో వ్యయంతో 515 కిలోమీటర్ల రహదారులు పూర్తి చేస్తాం. రూ.19,411 కోట్లతో 472 కిలోమీటర్లు అంతర్జాతీయ ప్రమాణాలతో రోడ్లు వేస్తాం. ఎకో టూరిజం కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తాం. విజయనగరం జిల్లా కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజ్ పనులు జరుగుతున్నాయి. విజయనగరం జిల్లాలో 519 ఎకరాల్లో ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణం త్వరిగతగతిన పూర్తిచేస్తాం.' అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

### టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి

అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలను టూరిజం క్లస్టర్లుగా తయారుచేస్తాం. రాబోయే రోజుల్లో స్థానికంగా 1000 వరకూ హోమ్ స్టేలు ఏర్పాటు చేసుకునేలా ఆర్థిక సాయం చేస్తాం. పాడేరులో మోదకొండమ్మ ఆలయం అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నాం. స్థానికంగా మహిళా శిశు సంక్షేమం కింద 96 అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. విశాఖ జిల్లాలో గిరిజనులందరికీ గ్రామీణ ఆవాజ్ యోజన కింద 54 వేల ఇళ్లు మంజూరు చేస్తాం. బాబాయిని చంపి నెపం నాపై వేద్దామని కుట్ర చేసిన వారి ఆటలు ఇక సాగనివ్వను. వారి ముసుగులు తొలగించి మీకు రక్షణ కల్పిస్తాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# అరకు కాఫీకి గ్లోబల్ బ్రాండ్ బూస్ట్!

## - సీఎం చంద్రబాబు సమక్షంలో 21 అవగాహనా ఒప్పందాలు

- టాటాతో జీసీసీ ఒప్పందం
- ఐటీసీతో కాఫీ సాగు విస్తరణ
- హెూమ్ స్టేలకు ఓయో మద్దతు
- గిరిజన ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్
- డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు ప్రోత్సాహం




**ఏఎస్ఆర్ జిల్లా/ పాడేరు, ఆగష్టు 9(ఎల్లో సింగం):** గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ఆదివాసీలకు జీవనోపాధి అవకాశాలు, వ్యవసాయ అభివృద్ధి, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించటం లాంటి అంశాల్లో ఏపీ ప్రభుత్వం కీలకమైన ఒప్పందాలను కుదుర్చుకుంది. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందాలు కుదిరాయి. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోని వివిధ సంస్థలు ఈ ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. అరకు కాఫీ మార్కెటింగ్ సహా వివిధ అటవీ, గిరిజన ఉత్పత్తులకు దేశీయంగా, విదేశాల్లో మార్కెటింగ్ కల్పించేలా ఈ అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. రంపచోడవరం ఐటీడీఏ ప్రాంతంలో రబ్బరు సాగును ప్రోత్సహించేందుకు వివిధ మౌలికసదుపాయాల కల్పన, సాగు విస్తరణ కోసం కేంద్రీయ రబ్బర్ బోర్డు ఐటీడీఏ తో ఒప్పందం కుదుర్చుకుంది. గిరిజన ఉత్పత్తుల విక్రయాలు, అరకు కాఫీకి ప్రోత్సాహం కల్పించేందుకుగానూ జీసీసీతో ఒప్పందం కుదిరింది. స్థానికంగా డ్వాక్రా మహిళలు రూపొందించిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అరకు కాఫీ కియోస్క్ ను మెప్మా ద్వారా ఏర్పాటు చేసేందుకు కూడా మరో ఒప్పందం కుదిరింది. ఇక గిరిజన సహకార కార్పోరేషన్ ఉత్పత్తులను అమెరికా లాంటి దేశాల్లో విక్రయించేందుకుగానూ హాతీ సర్వీసెస్ ఎల్ఎల్ సీ కంపెనీతోనూ జీసీసీ ఒప్పందం చేసుకుంది. యూఎస్ఏలోనూ జీసీసీ సంస్థ తన రీటైల్ ఆపరేషన్స్ చేపట్టేలా ఈ ఒప్పందం తోడ్పడనుంది. గిరిజన ఉత్పత్తులను ఏపీతో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విక్రయించేందుకు గానూ ట్రైఫెడ్ -ఏపీ జీసీసీలు సంయుక్తంగా రీటైల్ షోరూమ్ లను ఏర్పాటు చేసేందుకు ఈ రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. గిరిజనుల ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు ఉద్దేశించి ఈ ఒప్పందం తోడ్పడనుంది. అలాగే షోరూముల వద్ద అరకు కాఫీ కియోస్క్ లను ఏర్పాటు చేయాలని కూడా ఒప్పందంలో అవగాహన కుదిరింది. ప్రముఖ కార్పోరేట్ దిగ్గజం టాటా కన్స్యూమర్స్ సంస్థ కూడా ఆర్గానిక్ అరకు కాఫీని బ్రాండ్ చేసేందుకు, మార్కెట్ చేసేందుకు జీసీసీతో ఒప్పందం చేసుకుంది. చింతపల్లిలో రెడ్ చెర్రీ పండ్ల రైపెనింగ్, ప్రాసెసింగ్ యూనిట్ సహా మౌలిక సదుపాయాల కల్పన కోసం సబ్ కో సంస్థ ఎంఓయూని కుదుర్చుకుంది.

### గిరిజన ప్రాంతాల్లో హెూమ్ స్టేల అభివృద్ధికి ఎంఓయూలు

ప్రస్తుతం ఉన్న ప్రాంతంతో పాటు అదనంగా 1600 హెక్టార్లలో కాఫీ ప్లాంటేషన్ విస్తరించేందుకు ఐటీసీ సంస్థ ఐటీడీఏ పాడేరుతో ఒప్పందం చేసుకుంది. ఇప్పటికే 4010 హెక్టార్లలో స్థానిక రైతుల సహకార సంస్థతో కలిసి ఐటీసీ కాఫీని సాగుచేస్తోంది. కాఫీ బోర్డు కూడా గిరిజన ప్రాంతాల్లో కాఫీ సాగు విస్తరణ, నాణ్యమైన కాఫీ పంట ఉత్పత్తి, సాగులో సుస్థిర విధానాల అమలు కోసం ఒప్పందం చేసుకుంది. గిరిజన మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ కల్పించే అంశంపై ఫ్రాంటియర్ మార్కెటింగ్, ఈజీ మార్ట్ సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాన్ని చేసుకున్నాయి. పసుపు ఉత్పత్తి, వివిధ టర్మరిక్ ఉత్పత్తులకు మార్కెటింగ్ ను అనుసంధానించటం, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎక్విప్ సంస్థ ఐటీడీఏతో ఎంఓయూ కుదుర్చుకుంది. సీజన్ల వారీగా ఉత్పత్తి అయ్యే అటవీ ఉత్పత్తులను గిరిజన మహిళా సంఘాల ద్వారా విక్రయించేందుకు వీలుగా అవగాహన కల్పించేందుకు ఐఎస్బీ సంస్థ మరో కీలకమైన ఒప్పందం చేసుకుంది. ఇక పర్యాటక రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా గిరిజన ప్రాంతాల్లో హెూమ్ స్టేలను ఏర్పాటు చేసేందుకు ఓయో హెూమ్స్, హెూమీ హట్స్ సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. గిరిజన విద్యార్థుల్లో నైతిక విలువల పెంపుకోసం మార్పు సొసైటీ కూడా ఎంఓయూ చేసుకుంది. అలాగే ప్రకృతి సేద్యం, మార్కెటింగ్ సదుపాయాలు, జీవనోపాధి తదితర అంశాల్లోనూ అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. గిరిజన పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పర్చేందుకు ఏపీ టూరిజం ఫోరం ముందుకు వచ్చింది.













## రాఖీ పండుగ రోజు ఆడబిడ్డలకు ఇళ్లపట్టాలు

# ఎంతో సంతృప్తిని ఇచ్చింది

## - వర్చ్యువల్‌గా పట్టాల పంపిణీలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

- 2029 నాటికి అందరికీ సొంతింటి కలను నిజం చేస్తాం: సీఎం
- దశాబ్దాల కలలకు ముగింపు, న్యాయం లభించింది
- పేదల కోసం సూపర్ సిక్స్, ఉచిత ప్రయాణాలు, పించన్లు
- మంత్రి నారాయణ చొరవతో నెల్లూరులో వందల మందికి పట్టాలు








**అమరావతి, ఆగస్టు 9(ఎల్లో సింగం):**

2029 నాటికి ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను నిజం చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో 3సెంట్ల ఇంటి స్థలం ఇస్తామనే హామీని అమలుచేస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో పేదలు రెండు మూడు దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటే వాటిని రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారు. ఈ విషయం ఇప్పటికే ఎమ్మెల్యేలకు చెప్పామని...పలుచోట్ల వారు చొరవ తీసుకుని అర్హులకు పట్టాలు ఇప్పించడం అభినందనీయమని అన్నారు. నెల్లూరు భగత్ సింగ్ కాలనీలో 633 మందికి పట్టాల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు వర్చ్యువల్‌గా పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారాయణ విన్నపం మేరకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆన్లైన్‌లో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ:..."రాఖీ పండుగ రోజు ఆడబిడ్డలకు ఇళ్లపట్టాలు పంపిణీ చేయడం ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ఈ రోజు భగత్ సింగ్ కాలనీలో పట్టాలు అందుకున్న 633 మందికి శుభాకాంక్షలు. ఎక్కడ ఏ అవకాశం ఉన్నా పేదలకు సాయం చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుంది. నెల్లూరులో చొరవ తీసుకుని అన్ని సాంకేతిక సమస్యలు పరిష్కరించి మహిళలకు పట్టాలిచ్చిన నారాయణకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. పేదలను ఆదుకనేందుకు సూపర్ సిక్స్ సహా అన్ని పథకాలు అమలు చేస్తున్నామని.. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యాయని సిఎం అన్నారు. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నామని....ప్రభుత్వం ఇచ్చే పింఛన్లు, ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్నదాత సుఖీవభ, అన్నా క్యాంటీలు వంటి సంక్షేమ కార్యక్రమాలతో పేదల జీవన ప్రమాణాలు పెంచుతున్నామని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యంతో ఆడబిడ్డలకు మరింత మేలు జరుగుతుందని సిఎం అన్నారు. ఈ పట్టాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా మస్తానమ్మ, సయ్యద్ సబీహా అనే మహిళలు సిఎంతో మాట్లాడారు. దశాబ్దాలుగా తాము ఇక్కడ నివాసం ఉంటున్నా...ఈ రోజు ప్రభుత్వ చొరవ వల్ల తమకు పట్టాలు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. దీనికి కారణమైన సిఎం చంద్రబాబుకు వాళ్లు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం తమకు పట్టాల పంపిణీ పేరుతో మోసం చేసిందని....కానీ కూటమి ప్రభుత్వలో మంత్రి నారాయణ సహకారంతో తమకు కలగా మిగిలిన పట్టాలు నేడు తమ చేతికి వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు.

**ఇదీ నేపథ్యం...**

నెల్లూరు భగత్ సింగ్ కాలనీలో 1400 మంది పేదలకు శాశ్వత ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. భగత్ సింగ్ కాలనీ 54వ డివిజన్ లో వెంకటేశ్వరపురం హైవేను ఆనుకుని ఉంటుంది. ఇక్కడ సుమారు 20 ఏళ్ల నుంచి కొంతమంది పేదవారు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారు. ఆ తర్వాత కొంతమంది పక్కా ఇళ్లు నిర్మించుకున్నారు. ఇక్కడివారికి కనీస మౌళిక వసతులు లేవు.

తాగడానికి నీరు, కరెంట్, రోడ్లు, వీధి లైట్లు కాలువలు వంటి సదుపాయాలు లేవు. 2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే భగత్ సింగ్ కాలనీకి సదుపాయాలపై దృష్టి పెట్టారు. ఈ కాలనీలో మొత్తం 1400 కుటుంబాలున్నాయి. ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం, రోడ్లు, కాలువలు వీధిలైట్లు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అయితే 2019కు ముందే ఇక్కడి వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్రయత్నాలు చేసినా... కొన్ని కారణాల వల్ల జరగలేదు. 2019లో ప్రభుత్వం మారిపోవడంతో కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టాల ప్రక్రియ వేగవంతమైంది. సర్వేచేసి, అన్ని రికార్డులు పరిశీలించి 1429 మందికి పట్టాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 1400 మంది పేదలకు శాశ్వత ఇళ్ల పట్టాలు ఇవ్వాల్సి ఉండగా...తొలివిడతలో 633 మందికి ఆన్‌లైన్‌లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## సత్వర న్యాయంలో

# ఏపీ నెంబర్ 1 కావటమే లక్ష్యం

- రాష్ట్ర ప్రజలకు భరోసా ఇస్తూ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్
- ఇండియా జస్టిస్ రిపోర్ట్‌కి ఏపీ గర్వకారణం
- కూటమి పాలనకు న్యాయ రంగంలో ప్రశంసలు
- చట్టబద్ధ పాలనకు ప్రజలకు సీఎం భరోసా
- 6.32 స్కోర్‌తో దేశంలో రెండో స్థానంలో ఏపీ
- జగన్ పాలనలో పడిపోయిన ర్యాంకింగ్‌కు మళ్లీ లిఫ్ట్
- కర్ణాటక మొదటి, ఆంధ్రప్రదేశ్ రెండో స్థానం

**అమరావతి, ఆగస్టు 09(ఎల్లో సింగం):**

ప్రజలకు సత్వర న్యాయం అందించటంలో ఏపీని నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రజలకు న్యాయసహాయం, పోలీసింగ్ సహా వివిధ కేటగిరీల్లో ఏపీ దేశంలోనే రెండో స్థానంలో నిలవటంపై వచ్చిన కథనాలపై స్పందించిన సీఎం రాష్ట్ర ప్రజలకు భరోసా ఇస్తూ ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ అంశాల్లో దేశంలో రెండో స్థానంలో ఏపీ కీలకమైన మైలు రాయిని అందుకున్నా సంతృప్తి చెందటం లేదని.. ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టేంత వరకూ నిర్విరామంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సత్వర న్యాయం, పటిష్టమైన పోలీసింగ్ సహా వివిధ అంశాల్లో దేశంలోనే ఏపీ రెండో స్థానంలో నిలిచింది.

ప్రజలకు న్యాయ సహాయం అందించటంలో, శాంతిభద్రతల్లో ఏపీ టాప్ లో ఉందని ఇండియా జస్టిస్ రిపోర్టు 2025 వెల్లడించింది. రాష్ట్రంలో ప్రజలకు సత్వర న్యాయం అందటం శాంతిభద్రతలు, పోలీసింగ్, న్యాయవ్యవస్థ పనితీరు, సామాజిక, చట్టపరమైన పాలన తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఇండియా జస్టిస్ సంస్థ ఏపికి ర్యాంకింగ్ ఇచ్చింది. ఈ నివేదిక ఆధారంగా వివిధ పత్రికలు, వెబ్ సైట్లు కథనాలు వెలువరించాయి.


జగన్ హయాంలో రాజకీయ ప్రతీకారాలు, ప్రతిపక్ష నాయకుల్ని టార్గెట్ చేసేందుకు పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేయటంతో ఏపీ ర్యాంకింగ్ దిగజారిపోయింది. 2019 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్ ర్యాంకింగ్ పడిపోయింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో చట్టబద్ద పాలన తిరిగి వచ్చినట్టు ఇండియా జస్టిస్ రిపోర్టు పేర్కొంది. పోలీసింగ్ తో పాటు న్యాయ సహకారాన్ని అందించటంలో ఏపీ పనితీరు మెరుగైనట్టు ఆ నివేదిక వెల్లడించింది. ఇండియా జస్టిస్ రిపోర్టు లో 6.78 స్కోర్ తో కర్ణాటక రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. 6.32 స్కోర్ తో ఆంధ్రప్రదేశ్ దేశంలో రెండో స్థానంలో నిలిచింది. ఇక ఆ తదుపరి స్థానాల్లో తెలంగాణా, కేరళ, తమిళనాడు రాష్ట్రాలు ఉన్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతల సరైన నిర్వహణను కూటమి ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తుండటంతో ఏపీ మెరుగైన ర్యాంకింగ్ సాధించిందని మాధ్యమాల్లో కథనాలు వెలువడ్డాయి.

# మీ రక్షణ బంధమే నా బలం!

## - మంత్రిగా లోకేష్ భావోద్వేగ స్పందన







- ❑ మంగళగిరి మహిళలే నా అక్కాచెల్లెళ్లు
- ❑ మీ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని నెం.1గా చేస్తాను
- ❑ రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి నివాసంలో హృద్య సన్నివేశం
- ❑ మహిళల రాఖీలతో కొండంత బలమొచ్చింది

❑ **మీ నమ్మకానికి తగిన నాయకుడిగా నిలవడం నా బాధ్యత: మంత్రి లోకేష్**

**ఉండవల్లి, ఆగష్టు 9(ఎల్లో సింగం):**

నాకు సొంతంగా అక్కలు, చెల్లెళ్లు లేరు.. మంగళగిరి మహిళలే నా అక్కాచెల్లెళ్లు.. ఈరోజు మీరంతా రాఖీకట్టి నాకు అందించిన ఆశీస్సులు కొండంత బలాన్నిచ్చాయి.. మీ ఆశీస్సులతో మంగళగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెం.1గా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. రాఖీపౌర్ణమిని పురస్కరించుకొని మంగళగిరి నియోజకవర్గానికి చెందిన మహిళలు శనివారం ఉండవల్లి నివాసానికి వచ్చి మంత్రి లోకేష్‌కు రాఖీలు కట్టి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరి ఆడబిడ్డలందరికీ తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాననన్నారు. 2019 ఎన్నికల్లో నేను తొలిసారిగా పోటీచేసినపుడు 5,300 ఓట్లతో ఓటమిచెందాను. అప్పుడు నా రాజకీయ ప్రత్యర్థులు నన్ను విమర్శించడమేగాక కొడుకును గెలిపించుకోలేక పోయారంటూ చంద్రబాబుని కూడా అవమానించారు. అయితే ఓడిన చోటే గెలవాలన్న పట్టుదలతో పనిచేశాను. సొంత నిధులతో 26 అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేసి మీ అందరి అభిమానాన్ని చూరగొన్నాను. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో మంగళగిరిలో నన్ను రాష్ట్రంలోనే 3వ అతిపెద్ద మెజారిటీతో గెలిపించి విమర్శించిన వారి నోళ్లు మూయించారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నాను. ఆనాడు ఇచ్చిన హామీల్లో ప్రధానమైనది ప్రభుత్వభూముల్లో నివసించే వారికి శాశ్వత ఇళ్లపట్టాలు, తొలి ఏడాదిలోనే దాదాపు 3వేలమందికి పైగా పేదలకు వెయ్యికోట్ల విలువైన ఆస్తిని పంపిణీచేసి మాట నిలబెట్టుకున్నా. త్వరలోనే మరోవిడత ఇళ్లపట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంగళగిరి నియోజకవర్గంలో 200 అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాను. ఇందులో ప్రధానమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజి, విద్యుత్, గ్యాస్ పైప్ లైన్ల ఏర్పాటు, 100 పడకల ఆసుపత్రి, స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు వంటివి పురోగతిలో ఉన్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లన్నీ అభివృద్ధి చేస్తున్నాం. మహా ప్రస్థానం పేరుతో శ్మశాన వాటికల నిర్మాణం, పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టాం. ఇలా ఇచ్చిన ప్రతిహామీని నిలబెట్టుకోవడానికి నిరంతరం కృషిచేస్తున్నాను. మీరు ఇచ్చిన భారీ మెజారిటీ నా బాధ్యతను మరింత పెంచింది. మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు రెట్టింపు కష్టపడుతున్నా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా, మీ అందరి సహకారంతో మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు

# ఆడపడుచులకు అన్నగా..అండగా..ఉంటా

- ● అనురాగ బంధాలను పెంపొందించే పండుగ రాఖీ
- ● రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్
- ● మంత్రి సుభాష్‌కు రాఖీ కట్టిన మహిళలు

**రామచంద్రపురం, ఆగష్టు 9(ఎల్లో సింగం):**

ప్రజా జీవితంలో వేసే ప్రతి అడుగుల్లో ఆడపడుచులకు అన్నగా.. అండగా.. నిలిచి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురంలోని రాజగోపాల్ థియేటర్ కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని మహిళలు ఆధ్వర్యంలో జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల సమక్షంలో కేకు కట్ చేసి తెలుగింటి ఆడపడుచులంద రికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సోదరీ, సోదరుల మధ్య ఆత్మీయతలు, అనురాగాలకు ప్రతీకగా నిలిచే పండుగ రక్షా బంధన్ అని అన్నారు. సోదర భావానికీ సహోదర తత్వానికీ సోదర, సోదరీమణుల బంధానికీ తార్కాణంగా నిలుస్తోందని, జీవితాంతం ఒక సోదర బంధం అండగా ఉండాలని ఆడబిడ్డలు కోరుకునే పండుగ అని అన్నారు. తమ సోదరుల జీవితాల్లో విజయాలు కలగాలని మహిళా మూర్తులందరు ఆకాంక్షిస్తారని, రక్షాబంధన్ పండుగ మన సంస్కృతీ సంప్రదాయానికీ సంబంధిత ఔన్నత్యానికీ నిదర్శనమని తెలిపారు. మహిళా సాధికారత సాధించేందుకు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే సమగ్ర చర్యలు తీసుకుందని, పటిష్ట ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. మహిళల స్వయం ఉపాధి కోసం రామచంద్రపురం లో త్వరలోనే పలు శిక్షణలు ఇస్తామన్నారు. సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో విస్తృత అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం దృఢ నిశ్చయంతో పనిచేస్తుందని మంత్రి తెలిపారు. ఏనాటి బంధమో తెలియదు కానీ ఇంతమంది



ఆడపడుచులు నా క్షేమం కోరుకోవడం పూర్వజన్మ సుకృతం అన్నారు. మహిళల సంక్షేమం కోసం దీపం పథకం, తల్లికి వందనం విజయవంతంగా అమలు చేశామన్నారు. ఆగష్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళ లోకానికి స్వాతంత్ర దినోత్సవ కానుకగా అందిస్తున్నామన్నారు. ఈ ప్రజా జీవితంలో వేసే ప్రతి అడుగులో ఆడపడుచులకు అండగా నిలిచి, వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం మహిళలు మంత్రి సుభాష్ కు రాఖీలు కట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, వయిట్ల గజలక్ష్మి, విజయలక్ష్మి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆధ్యాంతం పండుగ వాతావరణంలో జరిగింది.



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు పాడేరు మండలం వంజంగిని సందర్శించి, వనదేవత మోదకొండమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. కాఫీ తోటల అభివృద్ధిని సమీక్షించి, ప్లాంటేషన్ రైతులతో ముచ్చటించారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి శంకుస్థాపనలు చేసి, ఉత్పత్తుల ప్రదర్శనను పరిశీలించారు. సంకల్పబలంతో గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం పునరుద్ఘాటించారు.
















# అనురాగ బంధాలను పెంపొందించే పండుగ రాఖీ

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**- క్యాంప్ కార్యాలయంలో గౌరవ మంత్రి వర్యులకు రాఖీ కట్టిన మహిళలు**

తెలుగింటి ఆడపడచులందరికీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదరీ, సోదరుల మధ్య ఆత్మీయతలు, అనురాగాలకు ప్రతీకగా నిలిచే పండుగ రక్షా బంధన్ అని అన్నారు. సోదర భావానికీ సహోదర తత్వానికీ సోదర, సోదరీమణుల బంధానికీ తార్కాణంగా నిలుస్తోందని, జీవితాంతం ఒక సోదర బంధం అండగా ఉండాలని ఆడబిడ్డలు కోరుకునే పండుగ అని అన్నారు. రక్తం పంచుకున్న సోదరుల జీవితాల్లో విజయాలు కలగాలని మహిళా మూర్తులందరు ఆకాంక్షిస్తారని, రక్షాబంధన్ పండుగ మన సంస్కృతీ సంప్రదాయానికీ సంబంధిత ఔన్నత్యానికీ నిదర్శనమని తెలిపారు.మహిళా సాధికారతసాధించేందుకు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే సమగ్ర చర్యలు తీసుకుందని, పటిష్ట ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో విస్తృత అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం దృఢ నిశ్చయంతో పనిచేస్తుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.



# టెక్కలి నుంచి తప్పించండి మహాప్రభో!

**- ఎల్.ఎన్.పేట మండల ప్రజల వేడుకోలు**

**- వైకాపా హయాంలో అనాలోచితంగా డివిజన్ మార్పు**

**- అప్పట్లోనే వ్యతిరేకించాన పట్టించుకోని నాటి ప్రభుత్వం**

**- రవాణా సౌకర్యాలు లేక మూడేళ్లుగా అవస్థలు**

**- మళ్లీ జిల్లాల విభజన ఉంటుందన్న వార్తలతో ఆశల మోసులు**

**- తమ మండలాన్ని మళ్లీ శ్రీకాకుళం డివిజన్‌లో కలపాలని వినతి**



శ్రీకాకుళం ఆగస్ట్ 9 (ఎల్లో సింగం)
కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక పోయినట్లు.. గత వైకాపా సర్కారు హయాంలో జరిగిన జిల్లాల పునర్విభజన ప్రక్రియ చాలా ప్రాంతాల వారిని కొత్త ఇబ్బందులోకి నెట్టింది. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ జిల్లాలోని లక్ష్మీనర్సుపేట(ఎల్.ఎన్.పేట) మండలం. జిల్లా పునర్విభజనలో భాగంగా ఈ మండలాన్ని తీసుకెళ్లి దూరంగా ఉన్న టెక్కలి డివిజన్‌లో పడేశారు. సరైన అధ్యయనం చేయకుండా.. సాధ్యాసాధ్యాలు పరిశీలించకుండా.. భౌగోళిక, సామాజిక అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా లోక్‌సభ నియోజకవర్గాలే ప్రాతిపదికగా రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలకు 26 జిల్లాలకు అప్పటి జగన్ సర్కారు పెంచింది. ఈ క్రమంలో శ్రీకాకుళం జిల్లాలో పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం మొత్తాన్ని పార్వతీపురం మన్యం జిల్లాలోకి రాజాం నియోజకవర్గాన్ని విజయనగరం జిల్లాలో చేర్చారు. ఈ రెండు నియోజకవర్గాల పరిధిలోని ఎనిమిది మండలాలు పోగా మిగిలిన 30 మండలాలతో కొత్త శ్రీకాకుళం జిల్లాను ప్రకటించినా రెవెన్యూ డివిజన్ల వర్గీకరణకు వచ్చేసరికి ఎల్.ఎన్.పేటకు అన్యాయం జరిగింది.

**డివిజన్ల వర్గీకరణలో అన్యాయం**

జిల్లాల పునర్విభజనతోపాటు రెవెన్యూ డివిజన్లు, మండలాల పరిధుల మార్పు ప్రక్రియను కూడా వైకాపా సర్కారు చేపట్టింది. ఆ మేరకు 2022 ఏప్రిల్ రెండో తేదీన కొత్త శ్రీకాకుళం జిల్లా నైసర్గిక స్వరూపాన్ని నిర్వచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. దాని ప్రకారం రెండు నియోజకవర్గాల పరిధిలోని ఎనిమిది మండలాలను తొలగించి 30 మండలాలతో కొత్త శ్రీకాకుళం జిల్లా మనుగడలోకి వచ్చింది. అదే సమయంలో అప్పటివరకు జిల్లాలో ఉన్న శ్రీకాకుళం, టెక్కలి రెవెన్యూ డివిజన్లకు అదనంగా పలాసను డివిజన్ కేంద్రంగా అప్‌గ్రేడ్ చేశారు. ఆ మేరకు జిల్లాలోని 30 మండలాలను మూడు రెవెన్యూ డివజన్లకు అదే జీవో ద్వారా కేటాయించారు. ఇక్కడే ఎల్.ఎన్.పేట విషయంలో అన్యాయం జరిగింది. మాండలిక వ్యవస్థ ఏర్పడినప్పుడు కాకుండా ఆ తర్వాత చాన్నాళ్లకు లక్ష్మీనర్సుపేట కేంద్రంగా ఏర్పాటైన ఎల్.ఎన్.పేట మండలం అప్పటినుంచీ శ్రీకాకుళం రెవెన్యూ డివిజన్‌లో అంతర్భాగంగా కొనసాగుతూ వచ్చింది. కానీ రెవెన్యూ డివిజన్ల పునర్వర్గీకరణ సమయంలో అన్ని మండలాలను సమానంగా మూడు డివిజన్లకు పంచాలనుకుందో ఏమో గానీ రాష్ట్ర ప్రభుత్వం ఎవరినీ సంప్రదించకుండా, ఎవరూ కోరకుండానే శ్రీకాకుళం డివిజన్‌లోని ఎల్.ఎన్.పేటను తీసుకెళ్లి టెక్కలి డివిజన్‌లో చేర్చింది. అప్పట్లో ఈ నిర్ణయాన్ని మండల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించి, మార్చాలని కోరినా ఆ ప్రభుత్వం పట్టించుకోలేదు. అప్పటి అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కూడా స్పందించలేదు.

**దూరాభారంతో అవస్థలు**

జిల్లా కేంద్రం, రెవెన్యూ డివిజన్ కేంద్రమైన శ్రీకాకుళం నగరంతో పోల్చితే టెక్కలికి ఎల్.ఎన్.పేట చాలాదూరంలో ఉంటుంది. శ్రీకాకుళం%-%ఎల్.ఎన్.పేట మధ్య దూరం 41 కిలోమీటర్లు. ఈ రెండిరటికీ మధ్యలో నియోజకవర్గ కేంద్రం, పట్టణ ప్రాంతమైన ఆమదాలవలస కూడా ఉంది. ఈ రెండిరటి మధ్య రవాణా సౌకర్యాలు పుష్కలంగా ఉన్నాయి. అదే ఎల్.ఎన్.పేట నుంచి టెక్కలి చాలా దూరంలో ఉంది. నేరుగా రవాణా సౌకర్యాలు కూడా లేవు. దాంతో ఎల్.ఎన్.పేట నుంచి ఆమదాలవలస లేదా శ్రీకాకుళానికి వచ్చి అక్కడి నుంచి టెక్కలిలోని డివిజన్ కార్యాలయాలకు వెళ్లాల్సి ఉంటుంది. ఇది మండల ప్రజలకు దూరాభారంతో కూడినది. దాంతో ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేయించుకునేందుకు టెక్కలి డివజన్ కేంద్రానికి వెళ్లాలంటేనే స్థానిక ప్రజలు భయపడిపోతున్నారు. తమ మండలాన్ని తిరిగి శ్రీకాకుళం డివిజన్‌లో చేర్చాలని కోరుతూ గతంలో పలుమార్లు స్థానిక ప్రజలు అధికారులు, నాయకులకు వినతిపత్రాలు సమర్పించారు. కాగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ జిల్లాల పునర్విభజనకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఎల్.ఎన్.పేట ప్రజలు ఈసారైనా తమ కష్టాలను గమనించి, విన్నపాన్ని మన్నించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మేరకు రెండురోజుల క్రితం సమావేశమైన స్థానిక ప్రముఖులు ఎల్.ఎన్.పేట మండలాన్ని టెక్కలి నుంచి తప్పించి శ్రీకాకుళం డివిజన్‌లో కలపడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు స్థానికులు సంతకాలతో కూడిన లేఖ అందజేశారు. తమ విజ్ఞప్తిని మన్నించి గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని సరిదిద్ది తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

# " సుపరిపాలనలో తొలి అడుగు"



నడకుదురు : ఆగస్టు 9 ఎల్లో సింగం న్యూస్
చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో " సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం పాత నడకుదురు గ్రామం నందు జరిగినది . ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల అమలు తీరును సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియపరుస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరిగినది.. ఆగస్టు 15 నుంచి " స్త్రీ శక్తి" పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఉపయోగించవలసిందిగా తెలపడం అయినది.. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల. శివ, గ్రామ టిడిపి అధ్యక్షుడు మాతంగి వేణు, %ూూజూ% బ్యాంక్ చైర్మన్ పెద్ద బోయిన హరినాథ్, బూత్ ఇంచార్జ్ మాతంగి గంగాధరరావు, %వఇవ్‌ఎ% పొట్టి చంద్రశేఖర రావు , రాజుల పాటి జగదీష్, వార్డ్ మెంబర్ పుట్టి ప్రకాష్ , పుట్టి సుబ్రమణ్యం, పొట్టి మహేష్. గోపాలకృష్ణ , జంపన అజయ్ తదితరులు పాల్గొన్నారు

**గండి పోచమ్మ అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలకు రావద్దు... ఆలయ కార్యనిర్వాహ కార్యదర్శి గండి లక్ష్మి కుమార్**

## ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నది



దేవీపట్నం ఆగస్టు 9 (ఎల్లో సింగం ప్రతినిధి):
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలం గోందురు గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంబు గండి పోశమ్మ అమ్మవారి దేవస్థానం,గోదావరి నదిలో వరద నీరు అధికంగా ఉండి ఆలయం వద్ద గోదావరి చాలా ఉధృతంగా ప్రవహిస్తుందనీ ఆలయ కార్యనిర్వాక కార్యదర్శి గండి లక్ష్మి కుమార్ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ శ్రీ అమ్మవారి ఆలయం,ఆలయ పరిసర ప్రాంతాలు అన్నీ కూడా బురద, వరద నీరు తో నిండి ఉన్నవి.కావున భక్తులకు శ్రీ అమ్మవారి దర్శనములను తాత్కాలికముగా నిలుపుదల చేయడమైనదనీ తిరిగి మేము భక్తులను శ్రీ అమ్మవారి దర్శనమునకు అనుమతించు తేది ప్రకటించు వరకు ఎవ్వరూ కూడా శ్రీ అమ్మవారి ఆలయం నకు రావద్దని తెలియజేశారు. అంతేకాకుండా గోదావరి నది అతి వేగంగా ప్రవహిస్తున్నదనీ గోదావరి నది దగ్గరకు వెళ్ళుట అతి ప్రమాదకరమని ఫోటోలకు గానీ, సెల్ఫీలకు గానీ మరి ఏ ఇతర పనులకు గానీ గోదావరి నది ఒడ్డులకు గానీ, గోదావరి నది దరిదాపులకు గానీ వెళ్ళరాదనీ ఆలయ కార్య నిర్వాహక కార్యదర్శి గండి లక్ష్మి కుమార్ తెలియజేశారు.

# లింగ నిర్ధారణ నిషేధ చట్టం పై మహిళా సంఘ సభ్యులకు అవగాహన సదస్సు. డిప్యూటీ. హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ

వాయల్పాడు 9/8/25(ఎల్లో సింగం)
గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పై మహిళా సంఘ సభ్యులకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ డి ఎమ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు. మండలం లోని చింతపర్తి పి. హెచ్. సి. పరిధిలోని విటలం గ్రామం లో నిర్వహిస్తున్న విలెజ్ ఆర్గనైషర్స్ సమావేశం లో హాజరైన మహిళా సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెచ్. ఈ. ఓ మహమ్మద్ రఫీ మాట్లాడుచు గర్భం లో



ఉన్న పిండం యొక్క లింగం ఆడ లేక మగ అని తెలుసుకోవడం చట్టరీత్య నేరం ఇందుకు సహకరించిన గర్భవతికి, వైద్యులకు లేక ఇతర కుటుంబ సభ్యులకు, ప్రోచ్చహించిన వారికి చట్టరీత్య జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా అమలు చేస్తారణి అన్నారు. గర్భం తో ఉన్నపుడు స్కానింగ్ అనేది కేవలం పిండం యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి మాత్రమేణని అన్నారు. ఈ కార్యక్రమం లో సి. సి. రెడ్డెప్ప, సి. హెచ్. ఓ రెడ్డెమ్మ, ఏ. ఎన్. ఎమ్ నగరత్న, ఆశాకార్యకర్త శంకరమ్మ, సంఘమిత్ర శాహీన తదితరులు పాల్గొన్నారు

# తిరుమలలో వైభవంగా శ్రావణ పౌర్ణమి గరుడసేవ



**తిరుమల, 2025 ఆగస్టు 09**ఎల్లో సింగం ప్రతినిధి...

తిరుమలలో శనివారం రాత్రి శ్రావణ పౌర్ణమి సందర్భంగా గరుడ వాహన సేవ వైభవంగా జరిగింది. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు.ఈ పౌర్ణమి గరుడ సేవ వార్షిక బ్రహ్మోత్సవాల్లో నిర్వహించే ప్రతిష్టాత్మక గరుడ సేవకు ముందు జరుగుతున్న కారణంగా టీటీడీ ఒక పరిశీలనాత్మక గరుడ సేవను నిర్వహించింది. ఈ సందర్భంగా టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి వివిధ విభాగాల అధికారులకు పలు సూచనలు చేశారు. బ్రహ్మోత్సవ గరుడ సేవలో వీలైనంత ఎక్కువ మంది భక్తులు వాహన సేవను తిలకించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని వారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, బోర్డు సభ్యులు శ్రీమతి రంగశ్రీ, శ్రీ దివాకర్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## చీరాలలో 36వ అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలు





చీరాలఎల్లో సింగం ప్రతినిధి...

చీరాలలో 36 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్:2025 ప్రారంభోత్సవం చేసిన చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య వీఆర్ఎస్ అండ్ వై ఆర్ ఎన్ కళాశాలలో శనివారం ఎమ్మెల్యే ఏం ఏం కొండయ్య ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని చీరాలలో నిర్వహించే బాధ్యత తీసుకున్న చీరాల నియోజకవర్గ తెలుగుదేశం అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్ర నాథ్ గారిని మరియు వారి కమిటీ సభ్యులను అభినందించారు.

రానున్న రోజుల్లో క్రీడాకారులను ప్రోత్సహించే మరిన్ని పోటీలను చీరాలలో రోజుల్లో క్రీడాకారులను ప్రోత్సహించే మరిన్ని పోటీలను చీరాలలో నిర్వహిస్తామని అన్నారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. బాపట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలలో బాలురు, బాలికలు 1500 మంది పాల్గొన్నారు. 9,10,11 మూడు రోజులు పోటీలు నిర్వహిస్తారు. చీరాలలో మొదటిసారి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తుండటంతో ఈ పోటీలను తిలకించేందుకు పెద్ద సంఖ్యల అభిమానులు వచ్చారు. ఈ కార్యక్రమంలో చీరాల ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ గారు, కాలేజీ ప్రిన్సిపాల్ పొగడదండ రవికుమార్ గారు మరియు బాపట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కమిటీ మెంబర్స్ , ఆర్గనైజింగ్ కమిటీ అరుణ్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే బేబినాయన...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...

బొబ్బిలి నియోజకవర్గం పరిధిలో గల బాడంగి మండలం ముగడ గ్రామంలో రెండు బైకులు ఢీకొని ఇద్దరు యువకు లకు గాయాలవ్వగా, అటువైపు వెళ్తున్న ఎమ్మె ల్యే బేబినాయన తన వాహనాన్ని ఆపి, వారిని బాడంగి ప్రభుత్వ ఆసు పత్రికి దగ్గరుండి పంపిం చి మానవత్వాన్ని చాటుకున్నారు...

## మెరుగైన వైద్యం కోసం ఎల్.ఓ.సి అందజేత

## -కూటమి నేతలతో కలిసి అందజేసిన

## కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్



విజయవాడ, ఎల్లో సింగం ప్రతినిధి...

ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్ .ఓ. సీ ను శనివారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమినేతలతో కలిసి అందజేశారు. 39 వ డివిజన్, విద్యాధరపురం, రావి చెట్టు సెంటర్ కు చెందిన తాడేపు షైనిక ప్రియ(11) తాడేపు రాకేష్ (13 ) కు కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ కొరకు ఇరువురికి రూ 10 లక్షల విలువైన ఎల్. ఓ. సీ లను అందజేశారు. పుట్టుకతో వినికిడి సమస్యతో బాధపడుతున్న తన ఇద్దరు పిల్లలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడానికి కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ కొరకు తండ్రి శ్రీనివాస రావు ఎన్డీఏ కార్యాలయంలో ఎల్ .ఓ. సీ కొరకు దరఖాస్తు చేశారు. షైనిక ప్రియ కు రూ 4 లక్షల ఎల్. ఓ. సీ రాకేష్ కు రూ 6 లక్షల విలువైన ఎల్ ఓ. సీ లను మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్ తో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి ఇరువురికి రూ 10 లక్షల విలువైన ఎల్. ఓ. సీ లను అందజేశారు. పుట్టుకతో వినికిడి సమస్యతో బాధపడుతున్న తన ఇద్దరు పిల్లలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడానికి కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ కొరకు తండ్రి శ్రీనివాస రావు ఎన్డీఏ కార్యాలయంలో ఎల్ .ఓ. సీ కొరకు దరఖాస్తు చేశారు. షైనిక ప్రియ కు రూ 4 లక్షల ఎల్. ఓ. సీ రాకేష్ కు రూ 6 లక్షల విలువైన ఎల్ ఓ. సీ లను మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్ తో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శీధర్ అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ. సీ లను మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు రెడ్డిపల్లి రాజు, బబ్బూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు



సీతంపేట ఆగస్ట్ 9 (ఎల్లో సింగం)

స్థానిక ఐటిడిఎ పరిధిలో ఘనంగా ఆదివాసీ దినోత్సవవేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకొండఎమ్మెల్యే నిమ్మక జయకష్ణ,మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తో పాటు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ వేడుకల్లో గిరిజన సాంప్రదాయదుస్తుల్లో గిరిజన సంప్రదాయ నృత్యాలతో స్థానిక ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ నుండి ఐటిడిఎ ప్రాంగణం వరకు సాగింది. తదుపరి ఆదివాసి దేవత విగ్రహానికిఎమ్మెల్యే, కలెక్టర్, ఐటిడిఎ పిఒ పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. వివిధ గిరిజనపాఠశాల విద్యార్థులు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ఆహూతుల్ని మంత్రముగ్ధుల్ని చేశారు. అంతకుముందు



ఐసిడిఎస్ వ్యవసాయ శాఖ, ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ, జిసిసి, ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.కార్యక్రమంలో ఐటిడిఎ ఎపిఒ జి. చిన్నబాబు, పాలకొండ డిఎస్పిరాంబాబు, డిఎం హెచ్ఐ ఎస్. భాస్కరరావు, గిరిజన సంక్షేశాఖ ఇంజినీరింగ్అధికారి కుమార్, ఎఎంసి చైర్మన్ సంధ్యారాణి, సిఐ చంద్రమౌళి, డిప్యూటీ డిఇఒరామ్మోహన్రావు, ఎఎంఒ కోటిబాబు, ఉపాధిహామీ ఎపిడి శ్రీహరిరావు, డిప్యూటీడిఎంహెచ్ఐ విజయ పార్వతి, టీఎస్పీ సభ్యులు తేజోవతి మాలయ్య, టిడిపిమండల అధ్యక్షులు సవర తోట మొఖలింగం, సత్తిబాబు నిబ్రం పాలకొండ నియోజకవర్గం టిడిపిఇన్చార్జ్ పడాల భూదేవి, మాజీ ఎంపిటిసి జయలక్ష్మి, ఆదివాసీ నాయకులుజనార్ధన్ రావు, సుబ్బారావు, కాంతారావు, సత్యారావు, భాస్కరరావు, మూటక రవి,అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, గిరిజన సంఘ నాయకులు, ఇతరప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ముఖ్యమంత్రి సహాయనిది కింద ఇప్పటివరకు 81 మంది లబ్ధిదారులకు రూ. కోటి 37 లక్షల రూపాయలు పంపిణీ
- రూ. 23,44,463 చెక్కులను లబ్ధిదారులకు మంత్రి వర్యులు చేతుల మీదుగా పంపిణీ
- మంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

అనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధివరం లాంటిదని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు. నిమ్మాడ కార్యాలయంలో శనివారం18 మంది లబ్ధిదారులకు రూ. 23,44,463 చెక్కులను మంత్రి వర్యులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు ఇప్పటివరకు 81 మంది లబ్ధిదారులకు రూ. ఒక కోటి 30 లక్షల రూపాయలు లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందించడం జరిగిందని పేర్కొన్నారు. వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారి జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదలకు అన్ని విధాలా మేలు చేసేలా పని చేస్తున్నదన్నారు. వైద్యఖర్చులతో ఆర్థిక అవస్థలు పడుతున్న ప్రజానీకానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తంలా నిలుస్తోందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి వైద్యఖర్చులతో ఆర్థిక అవస్థలు పడుతున్న ప్రజానీకానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తంలా నిలుస్తోందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధులు సైతం పక్కదారి పట్టించారని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 400 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి అందించడం జరిగిందని అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి వర్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ముఖ్య మంత్రి సహాయనిధి అందుకున్న లబ్ధిదారుల వివరాలు**

టి. షన్ముఖరావు, నందిగాం మండలం, కర్లపుడి, రూ. 1.80,000, ఎన్. సుందరమ్మ నందిగాం మండలం, కవిటి అగ్రహారం, రూ. 72, 656, జి.గిరిబాబు, నందిగాం మండలం, చెరుకుపల్లి, రూ, 41,200, బి.గజపతిరావు, నందిగాం మండలం, రూ.36,500, టీ,లక్ష్మ అమ్మ సంతబొమ్మాళి మండలం, లక్కివలస, రూ, 54,258, ఎం, కర్రయ్య, సంతబొమ్మాళి మండలం లక్కివలస, రూ.1,40,000, ఎస్, రాజేశ్వరి, సంతబొమ్మాళి మండలం, ఆర్,హెచ్చురం, రూ, 58,318, ఎస్, తాతయ్య, సంతబొమ్మాళి మండలం, లక్కివలస, రూ,58,795, జి.వెంకటరావు, సంతబొమ్మాళి మండలం కాశీపురం, రూ, 60,000, పి.మల్లేసు, సంతబొమ్మాళి మండలం, చిల్లపేట, రూ, 32,000, డి,



సింహచలం సంతబొమ్మాళి మండలం మూలపేట, రూ.4,00000, ఎన్, మోహిత్, సంతబొమ్మాళి మండలం, డిజీపురం, రూ. 45, 178, ఎ,ఎస్ గుప్తా కోటబొమ్మాళి గ్రామం, రూ.84,074, పి. ఉదయ్ కుమార్ కోటబొమ్మాళి, మండలం, పట్టుపురం, రూ. 74,358, కె.వాణయ్య, కోటబొమ్మాళి మండలం, సింహాద్రిపురం, రూ. 87,226, బి.కుమారి, కోటబొమ్మాళి మండలం చీపుర్లపాడు, రూ. 20,000, టి.భాస్కరరావు, శ్రీకాకుళం,రూ. 5,00000, బి.సత్యన్నారాయణ, టెక్కలి మండలం సొర్లిగాం, రూ.4,00000, లబ్దిదారులకు మంత్రి వర్యలు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌కు విరాళం....

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి..



బొబ్బిలి పట్టణం పూల్ బాగ్ కి చెందిన ఆదిమూలం లక్ష్మణరావు కుమారుడు ఆదిమూలం వినయ్ రాజేష్ తన కళ్యాణం సందర్భంగా రూ.10 వేలు ను అన్న క్యాంటీన్ కు విరాళంగా శనివారం ఎమ్మెల్యే బేబినాయన కు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన వినయ్ రాజేష్ ను అభినందించారు...

## కళాసీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బేబినాయన....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :

బొబ్బిలి పట్టణ పరిధిలో గల యుద్ధస్తంభం సమీ పంలో బొబ్బిలి కళాసి సంఘం విశ్రాంతి భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే బేబినాయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడు తూ ఈ విశ్రాంతి భవనం నిర్మాణం ద్వారా కళాసీ సంఘానికి అవసరమైన సౌకర్యాలు లభించడం తో పాటు, భవిష్యత్తు తరాలకు మేలు చేసే వేదికగా నిలుస్తుందని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో జగన్నాధపురం సర్పంచ్ బొద్దల పద్మ, పట్టణ వైసీపీ అధ్యక్షులు చోడుగంజి రమేష్ నా యుడు, వైఎస్ఆర్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి బొద్దల సత్యనారాయ ణ, ఎంపీటీసీ సభ్యులు రౌతు తిరుపతిరావు, నంబియర్ వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్లు బొబ్బా ది తవిటినాయుడు, సుంకరి సాయి రమేష్, ప్రముఖ వ్యాపారవేత్త కొత్త రాజా, కళాసీ సం ఘం జనరల్ సెక్రటరీ వర్మ ,కళాసీ సంఘం పెద్దలు మరియు సభ్యు లు పాల్గొన్నారు..

## మహామాయ కర్మగారంలో పవర్ ప్లాంట్‌లో భారీ అగ్ని ప్రమాదం

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వార్త
- విషయం బయటకు పోక్క కుండా గోప్యంగా ఉంచేందుకు సతవిధాల ప్రయత్నించిన మహామాయ కంపెనీ యాజమాన్యం
- ఇప్పటికే పలుమార్లు కర్మాగారంలో అగ్ని ప్రమాదాలు
- కర్మాగారానికి అగ్నిమాపక వాహనం లేకపోవడం సూచనీయం



శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి ఆగస్టు 9 :-

శృంగవరపుకోట నియోజకవర్గం ఎల్కోట మండల లో గల మహామాయ పవర్ ప్లాంట్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించి నేటికీ ఆరు రోజులు అయిన తరువాత ఆ నోట ఈ నోట విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది నియోజకవర్గంలో కర్మాగారాలు వస్తే ప్రజల తలరాతలు మారుతాయి చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఉద్దేశ్యంతో కారు చవకగా రైతుల వద్ద నుండి భూములను కొనుగోలు చేసి చుట్టుపక్కల ప్రజలకు మీకు అది చేస్తాం ఇది చేస్తాం అంటూ ప్రజా అభిప్రాయ సేకరణలో బూటకపు హామీలను ఇచ్చి కర్మగారాలు స్థాపించిన తర్వాత వాటిపై కన్నెత్తి చూడకపోగా ప్రజల నోటిలో బొగ్గు కొడుతున్నారని ప్రజలు వాపోతుంటే మరోపక్క భూములు ఇచ్చిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించక కర్మాగారంలో కూలి వారిగానే మిగిలి పోతున్నారు అంతే కాకుండా ఈ కర్మగారం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని చుట్టుపక్కల సుమారు 10 గ్రామాల ప్రజలు ఆందోళన కూడా వ్యక్తం చేస్తున్నారు ఇంత పెద్ద కర్మాగారం స్థాపించిన ఒక్క అగ్నిమాపక శాఖ వాహనం కూడా లేకపోవడం ప్రతి రెండు మూడు నెలలకు ఏదో ఒక చిన్న పెద్ద ప్రమాదాలు సంభవించటం ఈ కర్మాగారంలో పరిపాటిగా మారిందని స్థానిక ప్రజలు మీడియా దృష్టికి తీసుకువచ్చారు గత శనివారం అర్ధరాత్రి సమయంలో పవర్ ప్లాంట్ లో ఓ భారీ అగ్నిప్రమాదం సంభవించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఆ సమయంలో వర్షం పడటంతో కార్మికులు ఆ ప్రాంతంలో కొంచెం దూరంగా కొంతమంది ఉండటం మిగిలిన వారు వారి ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని పరుగులు తీయాల్సి వచ్చిందని కార్మికులు అందరూ అదే ప్రాంతంలో ఉంటే ప్రాణ నష్టం కూడా జరిగి ఉండేదని అగ్ని ప్రమాదం సంభవించిన తరువాత దాని ద్వారా వచ్చే వాయువును పూర్తిగా అదుపు చేసేందుకు సుమారు 24 గంటల సమయం పట్టిందని గుసగుసలు ఆడుకున్నారు మరోపక్క కార్మికుల కుటుంబీకులు పొట్టకూటి కోసం కర్మకారానికి వెళ్లినవారు తిరిగి వచ్చేంతవరకు వెయ్యి కళ్ళతో ఎదురు చూడాల్సి వస్తుందని ఇటువంటి అగ్ని ప్రమాదాలు వరుసగా సంభవిస్తే కానరాని లోకాలకు వెళ్లే అవకాశం ఉందని కంపెనీ యాజమాన్యం ఇటువంటి ప్రమాదాలు పునరావతం కాకుండా కంపెనీ యాజమాన్యంతో పాటు అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలతో పాటు కార్మికుల కుటుంబీకులు కోరుతున్నారు,

## సోదర బంధానికి ప్రతీక రక్షాబంధన్

### రంగన్నగూడెం సర్పంచ్ కసుకుర్తి రంగామణి

గౌరవం, నమ్మకం, సోదరబంధాని కి ప్రతీక రక్షాబంధన్ అని రంగన్నగూడెం సర్పంచ్ కసుకుర్తి రంగామణి అన్నారు. బాపులపాడు వండలం రంగన్నగూడెం గ్రామములో ఈరోజు ఉదయం రక్షాబంధాన్ని పురస్కరించుకొని గ్రామ ప్రముఖులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, సోదర సమానులు, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు కు రాఖీ కట్టి మిఠాయి తినిపించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ సోదరీమణి రంగన్నగూడెం సర్పంచ్ కసుకుర్తి రంగామణి గత నాలుగు సంవత్సరాలుగా రంగన్నగూడెం గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సహకారంతో గ్రామంలో 33లక్షల లతో సిమెంట్ రోడ్లు, 1.20 కోట్లతో ఆర్.డి.ఎస్



పథకంలో నూతన విద్యుత్ లైన్ లు త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించారని కొనియాడారు. ఈ సందర్భంగా కసుకుర్తి రంగామణి కి ఆళ్ళ వెంకట

# చట్టాల అమలుతోనే ఆదివాసులకు భద్రత... కుకునూరులో ఘనంగా ప్రపంచా ఆదివాసి దినోత్సవం

## ఆదివాసిలంతా ఐక్యమై ఆదివాసి వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని -ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పిలుపు





**రంపచోడవరం (కుకునూరు) ఆగస్టు 9 (ఎల్లో సింగం ప్రతినిధి)**

:ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9న పురస్కరించుకొని ఆదివాసి సంక్షేమ పరిషత్ ( 274/16) మరియు దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కుకునూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కుకునూరు ప్రధాన సెంటర్లో ఆదివాసి సాంప్రదాయ వాయిద్యాల తోటి, ఆదివాసి కళాకారుల నృత్యాలతోటి అంగరంగ వైభవంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అతిధుల తోటి ఆదివాసి అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆదివాసి యోధులను గౌరవించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఆదివాసి పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. అనంతరం ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆదివాసులు కల్పించిన చట్టాలు పటిష్టంగా అమలు జరిగితేనే ఆదివాసులకు రక్షణ, బద్రత ఉంటుందని చట్టాలు అమలు కాకుంటే ఆదివాసులకు రాజ్యాంగ హక్కులు అందని ద్రాక్ష గానే మిగిలిపోతాయని, అంతేగాక చట్టాలు నీరు గారు పోవడం వలన ఐదవ షెడ్యూల్ భూభాగంలోని భూమి నీరు అడివి అందులోని ఖనిజ సంపదను ఆదివాసి యేతరులు దోచుకుంటారని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వాలు మరియు ఏజెన్సీలో పనిచేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వలన 1/70 చట్టం ఉల్లంఘించ బడుతుందని, ఐదవ షెడ్యూల్ భూభాగం లోని ప్రధాన మండల కేంద్రాలన్నీ కూడా ఆదివాసి యేతరుల కబ్జాలో ఉన్నాయని అన్నారు. ఏజెన్సీ చట్టానికి విరుద్ధంగా వ్యాపారాలు వ్యవసాయం భూకబ్జాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉండే ఖనిజ సంపదను ప్రభుత్వాలు మల్టీనేషన్ కంపెనీలకు ధారదత్తం చేస్తున్నాయని వీటిపై ప్రశ్నించే వారిని నక్సలైట్ల పేరుతో ఊచకోతకోస్తున్నారని, పశ్చిమ ఏజెన్సీలో ఆదివాసి హక్కులపై పోరాడుతున్న ఆదివాసి నాయకులపై అనేక తప్పుడు కేసులు కూడా నమోదు అవుతున్నాయని వీటన్నిటిపై జాతీయ మానవ హక్కుల కమిషన్లు జాతీయ ఎస్టీ కమిషన్లు దృష్టి సారించాలని ఆయన కోరారు. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి దినోత్సవం గుర్తించడానికి ముఖ్య కారణం ఆదివాసులకు వారి హక్కులు సంపూర్ణంగా దక్కాలని, అంతరించిపోతున్న జాతులను వారి సంస్కృతిని పరిరక్షించాలని తెలియజేస్తుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదివాసి తెగలు పరిరక్షించడమే ఆదివాసి దినోత్సవ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ఇప్పటికే ఆదివాసీలు రాజకీయ పార్టీల పేరుతో మతాల పేరుతోటి ప్రాంతాల పేరుతోటి విభజించి పాలించబడుతున్నారని దీని మూలాన ఆదివాసుల ఐక్యత దెబ్బతిన్నదని దీన్ని అదునుగా చేసుకున్న ఆదివాసియేతరులు, నాన్ ట్రైబల్ రాజకీయ పార్టీలు ఏజెన్సీ ప్రాంతాన్ని విభజించి పాలిస్తున్నారని, మరోపక్క చట్టాలను ఉల్లంగించి ఏజెన్సీ ప్రాంతంలోకి నాన్ ట్రైబల్స్ వలసలు రావటం వలన ఏజెన్సీ చట్టాలు నీరు గారి పోవటమే కాకుండా ఆదివాసి హక్కులు దూరం అవుతున్నాయని ఆదివాసి సంస్కృతి అంతరించిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వాలు స్పందించి ఆదివాసి చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని నాన్ ట్రైబల్ వలసలు ఏజెన్సీలోకి రాకుండా అరికట్టాలని, 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఆదివాసి సంస్కృతి చట్టాలు హక్కులు పాఠ్యాంశాల్లో చేర్చాలని ఆదివాసి పండుగలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దినోత్సవానికి విచ్చేసిన ఆదివాసులకు, యువతీ, యువకులకు ఉద్దేశించి మాట్లాడుతూ ఆదివాసీలంతా ఉన్నత చదువుల్లో రాణిస్తూ ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందాలని, చదువుల్లో రాణిస్తూనే ఆదివాసుల హక్కుల కోసం పోరాడాలని రాజకీయ పార్టీలకు అతీతంగా ఆదివాసులను చైతన్యపరిచి కొమరం భీమ్, పూరి సింగరాజు, భీర్స ముండ వంటి ఆదివాసి అమరవీరుల స్ఫూర్తి తోటి ఉద్యమాన్ని భవిష్యత్తు తరాల కోసం ఆదివాసి మనగడం కోసం, అస్తిత్వం కోసం తీవ్రతరం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ కుకునూరు డివిజన్ అధ్యక్షులు కూర సంజీవరావు, ప్రచార కార్యదర్శి వేణుగోపాల్, ఏ టి ఏ జిల్లా నాయకులు పురెం సీతారాం రామయ్య, సోడే, వెంకటనారాయణ , బనారి బాలకృష్ణ, కౌలూరి లక్ష్మి%గాంజూ% మండల అధ్యక్షులు సరీయం ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శిపైదపరమేశ్వరరావు, సర్పంచులు పాయం సత్యనారాయణ, కట్టుపల్లి రామకృష్ణ, మడకం వెంకటేష్, కుంజ భద్రం, నాయకులు ఉయికా భద్రం, చందర్రావు , కూరం ఉషారాణి, కీసర ఈశ్వరమ్మ, రాజకీయ పార్టీ నాయకులు ముని శెట్టి నాగు, యుగంధర్, కొన్నే లక్ష్మయ్య, వర్కా శ్యామల, ఆదివాసి నాయకులు ప్రజలు విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలి

## ఆదివాసీ స్వయం పాలన రాష్ట్రం ప్రకటించాలి. ఏపీ ఆదివాసీ జేఏసీ డిమాండ్.







**దేవీపట్నం ఆగస్టు 9( ఎల్లో సింగం ప్రతినిధి):**

షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమకాల చట్టం ప్రకటించాలి,ఆదివాసీ స్వయం పాలన రాష్ట్రం ప్రకటించాలని, కారం తమ్మన్న దొర పేరుతో రంపచోడవరం కేంద్రంగా జిల్లా ప్రకటించాలని,షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగాలన్నీ స్థానిక ఆదివాసులతోనే భర్తీ చేస్తామన్న సీఎం చంద్రబాబు నాయుడు హామీ అమలు చేయాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ శేఖర్ డిమాండ్ చేశారు... సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈరోజు ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ముందుగా ఆదివాసీ పోరాటయోధుల చిత్ర పటాలకి పువ్వుల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తరువాత సర్పంచ్ కారం కృష్ణ బాబు దొర,తుర్రం లక్ష్మణ్ దొర చేతుల మీదుగా ఆదివాసీ జెండా ఆవిష్కరించారు.తరువాత ఆదివాసీలందరూ కలసి ఇందుకూరు పేట గ్రామం నుండి ఆర్ అండ్ ఆర్ కాలనీ పెద్ద భీం పల్లి 2 పెనికిల పాడు గ్రామం వరకు బైక్ ర్యాలీగా వెళ్లి అక్కడ మానహారంగా నిలబడి నినాదాలు ఇవ్వడం జరిగింది. అక్కడనుండి మళ్లీ బైక్ ర్యాలీగా ఇందుకూరుపేట దుర్గమ్మ తల్లి గుడి మెయిన్ సెంటర్ వరకు చేరుకొని ఆదివాసి భవనం స్థలం నుండి ర్యాలీగా వెళ్లి బస్టాండ్ సెంటర్లో సంస్థలపై నినాదాలు ఇవ్వడం జరిగింది.అక్కడనుండి ర్యాలీగా స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటుచేసిన ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు సభా స్థలానికి సభ అధ్యక్షులు కుంజం శ్రీను వాసు దొర అధ్యక్షతన మొదలైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవీపట్నం మండల మెజిస్ట్రేట్,తహసిల్దార్ కె.సత్యనారాయణ,ఎంపీడీవో సాల్మన్ రాజు,ఎంఈఓ కె.త్రిమూర్తులు,ఎంపీడీవో కార్యాలయం ఏవో వెంకటేశ్వర్లు, అతిథులు సర్పంచ్ కారం కృష్ణ బాబు దొర,తుర్రం లక్ష్మణ్ దొర,చిచ్చుడి శేషారావు,మడకం కన్నం రాజు,తుర్రం రామకృష్ణ దొర,సోదే నాగేశ్వరరావు,కారం పోచమ్మ,కందికొండ గౌరీశ్వరి,కురసం వెంకన్న దొర,మడకం బంగారు బాబు దొర,దూడ దైవబిక్షం,మడకం రామకృష్ణ దొర,కారం రామన్న దొర,యలగాడ నాగేశ్వరరావు,పెసా ఉపాధ్యక్షులు జీడి రామారావు మొదలైన వక్తులు సభకు వచ్చిన ఆదివాసి ప్రజలకు ఆదివాసి సంస్కృతి,సాంప్రదాయాలు హక్కులు చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం అన్ని గ్రామాల నుండి వచ్చిన గ్రామ పెద్దలకు శాలువలుతో ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగింది.అనంతరం దేవీపట్నం మండల మెజిస్ట్రేట్,తహసిల్దార్ కె.సత్యనారాయణ కి సమస్యలతో కూడిన పత్రాలు అందజేశామన్నారు.

ఈ కార్యక్రమంలో అరగంటి వీరభద్ర రెడ్డి,కెచ్చల అబ్బాయి రెడ్డి,మడి మురళి,చవలం విద్యాసాగర్,తెల్లం సింగరాజు దొర,కొమరం సూర్య చంద్రం దొర,కొమరం సూరిబాబు దొర,కుంజం పండు దొర,కుండ్ల సాయిరాం రెడ్డి,నడిపూడి భాను శంకర్ రెడ్డి,పెసా ఉపాధ్యక్షులు కుండ్ల సురేష్ రెడ్డి,సోదే వెంకన్న దొర మాజీ సర్పంచ్,పచ్చుకూరి అర్జునుడు,పొడియం సురేష్ దొర,దూసరి కనకదుర్గ మొదలైన వారు పాల్గొన్నారు

# కంపెనీ లకు వెళ్ళే బస్సులు క్రమశిక్షణతో నడపండి

## సూళ్లూరుపేట సి ఐ మురళీకృష్ణ





**తిరుపతి జిల్లా**
**సూళ్లూరుపేట డివిజన్**
**ఎల్లో సింగం రిపోర్టర్**
**ఆగస్టు తొమ్మిది శనివారం**

సూళ్లూరుపేట సి ఐ మురళీకృష్ణ శ్రీసిటీ లో ఉన్న కంపెనీ లకు ఉద్యోగులను తీసుకువెళ్ళి తీసుకొచ్చే తీసుకువచ్చేబస్ నిర్వాహ కులు/ యజమాను లతో శనివారం సూళ్లూరు పేట లో సమావేశం ఏర్పాటు చేసి, వారికి దిశా నిర్దేశాలు జారీ చేశారు పట్టణంలో రద్దీ ను దృష్టి లో ఉంచుకొని వారికి ఉదయం 7నుండి రాత్రి 9 గంటలు మధ్య చెంగాలమ్మ గుడి వద్ద కాళంగి నది పై గా వంతెన మీద ఇరువైపులా రాకపోకలు చేయవద్దు అని చెప్పడం జరిగింది, ఇంతకు ముందు కూడా అదేవిధంగా చెప్పడం జరిగింది అని కొందరు దానిని అతిక్రమించు చున్నారు అని అవిధంగా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము అని, అలానే సూళ్లూరుపేట పట్టణం లో రోడ్డుకి ఇరువైపులా బస్సులు నిలిపిన యడల వాటిపై రూ 1000/- అపరాధం. వేయడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో సూళ్లూరుపేట సి ఐ మురళీకృష్ణ, శ్రీసిటీ సి ఐ శ్రీనివాసులు, శ్రీసిటీ సెక్యూరిటీ ఆఫీసర్ రమేష్, ఎస్ ఐ తడ, ఎస్ ఐ శ్రీసిటీ మరియు సుమారు 30 మంది బస్సు యజమానులు పాల్గొనడం జరిగినది.

## ప్రతి శనివారం “అన్న ఎన్టీఆర్ కి “నివాళులు అర్పించడం లో భాగంగా!



# గిరిజనలు అభివృద్ధి చెందితే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- మెలియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తాం
- గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్రంలో ఏడాదిలో రూ. 1000 కోట్ల రూపాయలు మంజూరు చేశాం
- గత ప్రభుత్వం గిరిజనుల సంక్షేమాన్ని, అభివృద్ధిని విస్మరించింది
- గిరిజన యువతికి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు
- ఉపాధికి అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- పాతపట్నంలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు



గిరిజనలు అభివృద్ధి చెందితే రాష్ట్రా భివృద్ధి సాధ్యమని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు.శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి మంత్రి వర్యుల ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత నందమూరి తారక రామారావు గారు 1982లో గిరిజనుల అభ్యున్నతి కోసం ఐటీడీఏ వ్యవస్థను ఏర్పాటు చేశారని అన్నారు. అప్పటి నుంచి గిరిజనులకు విద్య, వైద్య, మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రధాన్యత ఇచ్చారని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఏడాదిలో రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు రూ. 1000 కోట్ల రూపాయాలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికే రూ. 230 కోట్ల రూపాయలు తాగునీరు సౌకర్యం కోసం నిధులు మంజూరు చేశామని అన్నారు. చిన్న తరహా పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నటు తెలిపారు.వాటితో పాటు పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గిరిజన యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు, ఉపాధి అవకాశాలు పొందేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ కేంద్ర ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా తీసుకు వెలుతున్నామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలన్ని అమలు చేశామని, తల్లికివందనం,అన్నదాత సుఖీభవ, మహిళలకు గ్యాస్‌సిలెండర్,పింఛన్లు పెంపు, అమలు చేశామని అన్నారు. ఈ నెల 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఒక్క పింఛన్లుకు రూ.32వేల కోట్లు ఖర్చు అవుతుందని అన్నారు. గిరిజన గ్రామాలకు ఇప్పటికే 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రానున్న రెండు సంవత్సరాల్లో అన్ని గిరిజన గ్రామాల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఫోన్లు సిగ్నల్ వ్యవస్థను మెరుగు పరిచేందుకు ఇప్పటికే రూ.4 కోట్లతో బీఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఉపాధి అవకాశాలు పొందేందుకు 2014-2019 సంవత్సరంలో రుణాలు మంజూరు చేశామని గత ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని విమర్శించారు.

కార్యక్రమంలో శాసన సభ్యులు బి.రమణమూర్తి, మామిడి గోవిందరావు, జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ ఆర్డీవో కృష్ణమూర్తి,ఆదివాసీ సంఘ ప్రతినిధులు, పాల్గొన్నారు.

**గత ప్రభుత్వం జిల్లాల విభజన అస్తవ్యస్తంగా చేశారు**

గత ప్రభుత్వం జిల్లాల విభజన అస్తవ్యస్తంగా చేశారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు, గిరిజన గ్రామాల్లో ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేవదని అన్నారు. రాష్ట్ర ఆర్ధిక వ్యవస్థను చిన్నా భిన్నం చేశారని అన్నారు. రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ఎంతమంది ఉన్నా అందరికీ అమ్మ ఒడి ఇస్తామని చెప్పి ఒక్కరి మాత్రమే ఇచ్చారని అన్నారు. గత ఐదేళ్లలో ఇటు వంటి కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అధికారం చేపట్టాక మల్లి ప్రారంభించామని అన్నారు. జిల్లా విభజనలో మన్యంకు వెల్లిన ఐటీడీఏను కొత్తగా మెలియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మిరియల శిరీష విజయ భాస్కర్ సొంత నిధులతో ‘ఉచిత ఆటో సేవ’

### నూతనంగా ప్రారంభించిన సబ్ కలెక్టర్ కల్పశ్రీ





రంపచోడవరం ఆగస్టు 9 (ఎల్లో సింగం ప్రతినిధి): అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం లో పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్.. లోతట్టు గిరిజన గ్రామాలనుండి గిరిజనులు గిరిజన ఇతరులు రాజమండ్రి కాకినాడ విశాఖపట్నం హైదరాబాద్ గుంటూరులలో గల ఆస్పటల్స్ కు వెళ్లి చనిపోతే ఆ చనిపోయినటువంటి వ్యక్తి స్వగ్రాహానికి తీసుకురావడానికి కాకినాడ నుండి విఆర్ పురం ఏటపాక వైరామారం గుర్తుతెడు వెళ్లాలంటే సుమారు 25 వేల రూపాయలు ఖర్చవుతుంది. ఆ 25 వేల నిరుపేదలైన గిరిజనులు గిరిజ నేతలు వద్ద ఉండవని ఉద్దేశాలతో దూరప్రాంతాలకు వెళ్లేందుకు అలాగే రాజమండ్రి కాకినాడ విజయవాడ హైదరాబాద్ ఎక్కడ ఏజెన్సీ వాసులు చనిపోయిన సరే మృతదేహాన్ని వారి ఇంటికి తరలించడానికి ఎమ్మెల్యే మిరియాల శిరీష గత సంవత్సరంలో 9-8-2024( ప్రపంచ ఆదివాసి దినోత్సవం) రోజున సొంత బొలెరో వాహనాన్ని అంబులెన్స్ గా ప్రారంభించడం జరిగింది. ప్రారంభించిన రోజు నుండి ఎవరు వద్ద నుండి ఎటువంటి డబ్బులు తీసుకోకుండా సొంత ఖర్చులతో ఉచితంగా ఇప్పటివరకు 146 మృతదేహాలను 884248 కిలోమీటర్లు తిరిగి వారి స్వస్థలాలకు తరలించడం జరిగింది. అదేవిధంగా ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ రంపచోడవరంలో రోడ్డు పక్కన ఇల్లు అద్దెకు తీసుకొని నివాసం ఉంటుండగా హాస్పటల్ వద్దకు వెళ్లేటువంటి రోగులు నడిచి వెళ్తున్నారని గమనించి హాస్పటల్ వద్దకు వెళ్లే రోగులకు ఎవరైనా సరే నడిచి వెళ్ళకూడదు అనే ఉద్దేశంతో తమ సొంత ఖర్చులతో ఉచితంగా ఆటోని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ఆటో రంపచోడవరం అంబేద్కర్ సెంటర్ మరియు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి గవర్నమెంట్ హాస్పటల్ వరకు తిరిగి ఆస్పటల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు రెండు కిలోమీటర్లు ఉచితంగా ఎవరు దగ్గర ఏ ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా తరలించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రంపచోడవరం గ్రామంలో ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతుంటే వారిని ఏరియా ఆసుపత్రికి తరలించి మళ్ళీ ఆశ్రితం నుండి ఇంటికి తీసుకు వెళ్ళడానికి ఉపయోగించుకోవచ్చు ఎవరి వద్ద ఎటువంటి రూపాయి కూడా రక్షించకుండా ఈ ఉచిత ఆటో సేవను ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ వారి ఆర్థిక సహాయంతో ఈరోజు ప్రపంచ ఆదివాసి దినోత్సవం అన్నాడు ఎస్టి కమిషన్ చైర్మన్ చూడల బుద్ధిరెడ్డి మరియు గిరిజన ఏడు తెగలకు సంబంధించినటువంటి కుల పెద్దలతో కలిసి సబ్ కలెక్టర్ కేఆర్ కల్పశ్రీ ఐఏఎస్ రంపచోడవరం వారు ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు...


## నాయి బ్రాహ్మల ఉచిత విద్యుత్ 150 యూనిట్ల నుండి 200 యూనిట్లు కు మారుస్తూ ఇచ్చిన ఉత్తర్వులకు హర్షం వ్యక్తం,

### రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి కృతజ్ఞతలు తెలిపిన నాయి బ్రాహ్మణులు,



శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి ఆగస్టు 9 :- శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల కేంద్రంలో గల శ్రీ సిద్ధి వినాయక నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ఇస్తున్న 150 యూనిట్ల సబ్సిడీ 200 యూనిట్లకు పెంచుతూ ఇచ్చిన ఉత్తర్వులపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యులు కోళ్ల లలిత కుమారికి కృతజ్ఞతలు తెలిపారు శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కొత్తవలస స్థానిక సంఘ భవనంలో ప్రధాన కార్యదర్శి మలువలస సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు వడ్డాది శంకర్రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బీసీల పక్షపాతిని మరో మారు నిరూపించారని రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులస్తులమైన నాయి బ్రాహ్మణులకు ఇప్పటివరకు అందిస్తున్న 150 యూనిట్ల విద్యుత్తును 200 యూనిట్లకు పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు అలానే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సబ్సిడీ అమలు కావడం లేదని ఆ ప్రాంతాలలో కూడా విద్యుత్ సిటీ అమలు అయ్యేటట్లు అధికారులను ఆదేశించాలని కోరారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తెలగరాపు అప్పారావు, ఉపాధ్యక్షులు ఆర్ వి ఏ జీ ప్రసాద్, కోశాధికారి పట్నాల కృష్ణ ప్రసాద్, ఉప కార్యదర్శి తెలగరాపు దేవుళ్ళు, మండల కన్వీనర్ తెలగ రాపు సుందర్రావు, సలహాదారులు గోలజాపు గౌరీ,గోలజపు మరిడి బాబు, ఆతవ వెంకట్రావు, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి



మోపిదేవి:- ఆగస్టు ::9బీ ఎల్లో సింగం న్యూస్ మోపిదేవిలోని శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ శనివారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ ఆయనకు ఘన స్వాగతం పలుకగా, తొలుత నాగ పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలను వెంకటరమణ దంపతులు తొలుత నాగ పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలను వెంకటరమణ దంపతులు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు.

# ఏజెన్సీలోని ప్రపంచ ఆదివాసి దినోత్సవం అన్ని గిరిజన తెగలతో ఘనంగా నిర్వహించడం జరిగింది

## రాష్ట్ర ఎస్టీ కమిటీ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి





**రంపచోడవరం ఆగస్టు 9 (ఎల్లో సింగం ప్రతినిధి):**
సమీపంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ (వై టి సి) లో అన్ని గిరిజన తెగల సంఘాల సభ్యులతో, గిరిజనులతో, ప్రజాప్రతినిధులతో, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో, వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులతో ప్రపంచ ఆదివాసి దినోత్సవం రాష్ట్ర ఎస్టీ కమిటీ చైర్మన్ సోళ్ళ బోజ్జి రెడ్డి, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ నిర్వహించారు. ముందుగా ఎస్ టి కమిటీ చైర్మన్, రంపచోడవరం సబ్ కలెక్టర్ వివిధ గిరిజన సంఘాల నాయకులతో, గిరిజనులతో ఆదివాసి జెండా ఆవిష్కరించిన అనంతరం గిరిజన హక్కుల పోరాటం కోసం పోరాడిన గిరిజన నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అదేవిధంగా జ్యోతి ప్రజ్వళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిటీ చైర్మన్ యస్. బొజ్జి రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాలైన చట్టాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఎస్టి కమిటీ గిరిజన హక్కుల కోసం నా వంతు కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని అన్ని గిరిజన తెగలు కలిసికట్టుగా మన ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని గిరిజన సమస్యలు ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి గిరిజనుడు గిరిజనులకు సంబంధించిన చట్టాలు తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని అన్ని గిరిజన సంఘ నాయకులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కరించుకునే విధంగా అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీ లోను గిరిజనులందరూ కలిసికట్టుగా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆమె అన్నారు. గిరిజనులకు సంబంధించిన చట్టాలన్నీ పూర్తిగా చదవడం జరిగిందని ఆమె అన్నారు. వై రామవరం మండలం రెండు మండలాలుగా విభజించి గుర్తేడు మండలం ఏర్పాటుకు మా వంతు ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందని అదేవిధంగా గుర్తేడు మండలం అయిన తర్వాత ఆ ప్రాంత గిరిజనులు అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడు తుందని ఆమె అన్నారు. గతంలో ఈ ప్రాంత గిరిజనులు వివిధ రకాలైన రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే కోరుకొండ వెళ్లేవారని ప్రస్తుతము మన రంపచోడవరం గ్రామంలోని పి ఎం ఆర్ సి నందు సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు చాలావరకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ ప్రాంతంలోని ఎక్కువగా టీనేజ్ గర్భాలు ధరించే వారిని అదేవిధంగా టీనేజ్ గర్భాల గురించి చాలామందికి అవగాహన కల్పించడం జరిగిందని ఆమె అన్నారు. అడవి హక్కుల చట్టం ద్వారా కొన్ని సంవత్సరాల నుండి పోడు వ్యవసాయం చేసుకుంటున్న వారిని దరఖాస్తుల ద్వారా గ్రామ సభలు నిర్వహించి వారి అర్హతలను బట్టి అడవి హక్కుల చట్టం ద్వారా పట్టాలు మంజూరు చేయడం జరిగిందని ఆమె అన్నారు. రంపచోడవరం ఎంపీపీ శ్రీమతి బంధం శ్రీదేవి మాట్లాడుతూ రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో గిరిజన రోగులకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె అన్నారు. గిరిజనులకు సంబంధించిన చట్టాలు గిరిజనులు అందరూ తెలుసుకోవాలని ఆమె అన్నారు. రంపచోడవరం జడ్పీటిసి సభ్యురాలు శ్రీమతి పండా వెంకటలక్ష్మి మాట్లాడుతూ గిరిజన తెగలు అందరూ కలిసికట్టుగా గిరిజన చట్టాలు అమలుపై అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆమె అన్నారు. జీవో నెంబర్ 3 అమలు చేయాలని అదేవిధంగా ఏజెన్సీ లోని గిరిజన విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలకు పోటీ పడాలని ఆమె అన్నారు. రంపచోడవరం సర్పంచ్ మంగ బొజ్జయ్య మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని గిరిజనులందరూ కలిసికట్టుగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని అదేవిదంగా మారుమూల గ్రామాలలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు కూడా కృషి చేయాలని ఆయన అన్నారు.రాష్ట్ర గిరిజన సలహా న్యాయవాది పల్ల త్రినాధరావు మాట్లాడుతూ గిరిజన పెద్దలు పోరాటాల వల్లనే ఆదివాసులకు రాజ్యాంగం ద్వారా వివిధ రకాలైన చట్టాలు ఏర్పాటైనవని అయన అన్నారు. ఈ భూమిపై ప్రతి మనిషి జీవించే హక్కు రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. 2006 సంవత్సరంలో గిరిజనుల కొరకు అడవి హక్కుల చట్టం రావడం జరిగిందని ఆయన అన్నారు. పిసా గ్రామ సభల ద్వారా గిరిజన గ్రామాలకు సంబంధించిన వివిధ రకాలైన తీర్మానాలు తీసుకోవచ్చని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతాల్లోని గిరిజనులకు వివిధ రకాలైన రాజ్యాంగం ద్వారా ప్రత్యేక హక్కులు ఉన్నాయని ఆయన అన్నారు. మారుమూల గ్రామాలకు రోడ్లు ఏర్పాటుకు నిబంధన ప్రకారం ఫారెస్ట్ క్లియరెన్స్ తప్పనిసరిగా ఉండాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని గిరిజనులకు భూములపై పూర్తి హక్కులు కల్పించే విధంగా 1/70 చట్టం గిరిజనులకు ఒక హార్ట్ లాంటిదని ఆయన అన్నారు. ఆదివాసి చైతన్య సంఘ అధ్యక్షులు వెదుర్ల లచ్చిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత గిరిజనులకు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. ఈ ప్రాంత గిరిజనులకు రోడ్లు, వైద్యము, విద్య, త్రాగునీరు వివిధ రకాలైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.రాజమండ్రి, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రులకు రంపచోడవరం నుండి రిపేర్ చేసే రోగులతో సహాయముగా వెళ్లే వారికి ప్రత్యేకమైన వసతి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఎల్ టి ఆర్ పి కేసులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఆదివాసి నాయకులు కంగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనులకు సంబంధించిన చట్టాలు పక్కాగా అమలు చేయాలని అదేవిధంగా 1/70 చట్టం పక్కాగా అమలు చేయాలని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతంలోని గిరిజనులకు ఉపయోగపడే విధంగా వివిధ రకాలైన ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని ఆయన అన్నారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతంలోని ఉద్యోగాలన్ని గిరిజనులకే ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. గొర్లె చిన్న నారాయణరావు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రపంచంలోని ఆదివాసులందరికీ ఈ రోజున ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా ప్రకటించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలోని గిరిజనులకు వివిధ రకాలైన చట్టాలు ఉన్నాయని ఆయా చట్టాలు అమలుపరిచే విధంగా గిరిజనులు అందరు కలిసికట్టుగా ముందుకు రావాలని ఆయన అన్నారు. ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజనులు అందరికీ రాజ్యాంగం ద్వారా వివిధ రకాలైన హక్కులు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. మాజీ న్యాయవాది వింజెల సోమయ్య మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ఏర్పాటుచేసిన వివిధ రకాలైన చట్టాలను అమలు చేయించుకునే విధంగా నిబంధన ప్రకారం అందరు కలిసికట్టుగా పని చేయాలని ఆయన అన్నారు. 1/70 చట్టం ఉపయోగాల గురించి తెలియజేయడం జరిగింది. గిరిజన ప్రాంతంలోని ఏ సమస్యలైనా ఏ పనులైన చట్టం ప్రకారం మనమందరం వివిధ రకాలైన పనులు ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఇక్కడ పరిష్కారం కాని పనులు కోర్టు ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆయన అన్నారు. రాజ్యాంగం ద్వారా హక్కులు సాధించుకోవచ్చని ఆయన అన్నారు. తీగల బాబురావు మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనులందరూ కలిసికట్టుగా మన ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు. మన ప్రాంత గిరిజన యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు. అదేవిధంగా రంపచోడవరం శాసనసభ్యులు శ్రీమతి మిరియాల శిరీష దేవి వారి ఆర్థిక నిధులతో రంపచోడవరం దేవీపట్నం సెంటర్ నుండి ఏరియా ఆసుపత్రి వరకు నడవలేని రోగులకు ఉచితంగా ప్రయాణించే విధంగా ఆటోను రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, ఎస్టీ కమిటీ చైర్మన్ యస్. బొజ్జిరెడ్డి. స్థానిక ప్రజా ప్రతినిధులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏజెన్సీలోని ఏడు తెగలకు సంబంధించిన గిరిజనులైన బోరగా గంగరాజు, శరంకోట అబ్బాయి రెడ్డి, ఎలగాడి ఆదినారాయణ. గంటి మల్ల అప్పలరాజు. వింజెల సోమయ్య, బి. ప్రసాద్, కానేం విజయలక్ష్మిలను ఎస్టి కమిటీ చైర్మన్ వారి, రంపచోడవరం సబ్ కలెక్టర్ వారి అదేవిధంగా గిరిజన సంఘ నాయకులతో సాల్వగప్పి మూమెంటో లతో పూలదండలతో సన్మానించడం జరిగింది. అదేవిధంగా వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులతో ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ శాఖలకు సంబంధించిన స్టాల్స్ అదేవిధంగా ప్రత్యేక మెడికల్ క్యాంపు తదితరవి ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డిఎన్వి రమణ ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఏర్పాట్లను పర్యవేక్షించి భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుంజం వంశి,ఈఈ ఐ. శ్రీనివాసరావు, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారి కృష్ణమోహన్, గిరిజన సంక్షేమ శాఖ సూపర్డెంట్ బి.కిషోర్, వ్యవసాయ శాఖ ఏడిఏ కె. సావిత్రి,మండల వ్యవసాయ శాఖ అధికారి కె.లక్ష్మణ్,మాజీ సర్పంచ్ వై.నిరంజన్ దేవి, పి హెచ్ ఓ దేవదానం, పిఏఓ ఎల్. రాంబాబు, ఎ డి యం %డ% హెచ్ ఓ డాక్టర్ డేవిడ్, ఉపాధి హామీ పథకం ఎపిడి బి. సత్యనారాయణ, డిఈ భవాని, డీఎడ్ కాలేజీ ప్రిన్సిపాల్ యం. చిన్ని బాబు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు,మడకం వర ప్రసాద్ దొర, శుభ కృష్ణ దొర తదితరులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేటలో ప్రభుత్వ భూమిఆక్రమణ యత్నం - అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ప్రశ్నలు

**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం రిపోర్టర్ ఆగస్టు తొమ్మిది శనివారం**

సూళ్లూరుపేట పట్టణ.లోని స్వతంత్రపురం ప్రాంతంలో ఉన్న గుంట పోరంబోకు ప్రభుత్వ భూమి (సర్వే నంబర్ 323ఏ) మళ్లీ ఆక్రమణ ప్రయత్నాలకు గురైంది. సుమారు 25 సెంట్ల స్థలాన్ని శు క్రవారం అర్ధరాత్రి కొంతమంది వ్యక్తులు మట్టిని తోలుతూ అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నించిన ఘటన స్థానికుల్లో ఆగ్రహం రేపుతోంది. సుమారు రూ. 6 కోట్ల విలువ గల ఈ భూమి గతంలో కూడా పలుమార్లు ఆక్రమణ దళాల దృష్టిలో పడగా, ప్రజల ఫిర్యాదులతో ఆ యత్నాలు ఆగిన సంగతి తెలిసిందే. మధ్యరాత్రి భూమి తవ్వకాలు ప్రత్యక్ష సాక్షుల ప్రకారం, శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు యంత్రాల సహాయంతో భూమిని తవ్వి, మట్టిని తరలించే పనులు చేపట్టారు. ఈ విషయం తెలిసిన స్థానికులు వెంటనే మున్సిపల్ అధికారులు, తాసిల్దార్ కార్యాలయానికి సమాచారం ఇచ్చినప్పటికీ, ఎటువంటి తక్షణ చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది. అధికారుల హామీలు గాల్లో కలిసినట్టే ఈ భూమి ప్రభుత్వ ఆస్తి కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ రక్షిస్తామని మున్సిపల్ కమిషనర్, తాసిల్దార్ గతంలో బహిరంగంగా హామీ ఇచ్చిన విషయం గుర్తుచేసుకుంటూ, స్థానికులు ఇప్పుడు "అయితే రాత్రివేళల్లో ఎవరి అనుమతితో పనులు జరుగుతున్నాయి?" అని ప్రశ్నిస్తున్నారు. అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఆక్రమణదారులు ధైర్యంగా ముందుకు వస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. భూమి భవిష్యత్తు అనిశ్చితి పలుమార్లు ఆక్రమణ యత్నాలు జరిగే ఈ భూమి రక్షణ కోసం ఎలాంటి స్థిరమైన చర్యలు తీసుకోకపోతే, భవిష్యత్తులో ఇది పూర్తిగా ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లిపోతుందన్న భయం ప్రజల్లో నెలకొంది. "ఇది ప్రభుత్వ ఆస్తి. మనందరి ఆస్తి. దాన్ని కాపాడటం అధికారులు, ప్రజల బాధ్యత" అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్



ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ స్థాయిలో విచారణ జరిపి, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, భూమిని రక్షించేందుకు శాశ్వత సరిహద్దు గుర్తులు, భద్రతా గోడ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# 14నెలల్లో రూ.1.75కోట్లు సీఎంఆర్ఎఫ్ నిధులు

## సీఎం చంద్రబాబుకు అర్బన్ నియోజవర్గంపై ఉన్న ప్రేమకు నిదర్శనం

**- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**- అర్బన్ కార్యాలయంలో 6మందికి 6.47లక్షలు చెక్కులు అందజేత**

**- నాలుగేళ్లలో నియోజకవర్గ అభివృద్ధి చూస్తారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం (ఎల్లో సింగం ప్రతినిధి):
14 నెలల కాలంలోనే ఒక్క అనంతపురం అర్బన్ నియోజకవర్గానికే రూ.1.75 కోట్లు సీఎంఆర్ఎఫ్ నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంజూరు చేశారని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం ఆరు మందికి రూ.6.50 లక్షలు చెక్కులు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే దగ్గుపాటికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం నగరంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారని.. అడిగిన వెంటనే సాయం చేస్తున్నారని అన్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి ఒకరికి కూడా ఇలాంటి సాయం చేయలేదని విమర్శలు చేశారు. ఆయన పాలనలో ఎక్కడ చూసినా గుంతలు రోడ్లు కనిపించేవని.. కానీ ప్రస్తుతం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు మరమ్మతులు చేశారన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా లక్షకు పైగా ఇళ్ల వద్దకు మేము వెళ్లామని.. ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించామన్నారు. ప్రజల నుంచి కూడా మంచి స్పందన వచ్చిందన్నారు. తొలి సంతకం ద్వారానే ఐదు కీలక హామీలు నెరవేర్చడంతో పాటు 47 వేల కోట్ల రూపాయలుబీసీలకు కేటాయించారన్నారు. పదివేల కోట్ల రూపాయలు తల్లికి వందనం ద్వారా అందించారన్నారు. రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ కింద ఒక్కో రైతుకు 7వేల రూపాయలు అందించినట్లు వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి.. 8.50లక్షల ఉద్యోగాలు కూడా ఇప్పటికే ఇచ్చారన్నారు. 2027 కి పోలవరం పూర్తి చేస్తామని.. అమరావతిని ప్రపంచంలోనే ఒక ఆదర్శ రాజధానిగా తీర్చిదిద్దుతామన్నారు. మరో నాలుగేళ్లలో రాష్ట్రంలో మరింత అభివృద్ధి సంక్షేమాన్ని చూస్తారన్నారు. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో హంద్రీనీవా కాల్వను 1800క్యూసెక్కుల నుంచి 3600 క్యూసెక్కులకు సామర్థ్యాన్ని పెంచారన్నారు. 100 రోజుల్లోనే ఈ పనులు పూర్తి చేసి రికార్డు సృష్టించారన్నారు. అర్బన్ నియోజక



వర్గంలో సమస్యకు కూడా ముగింపు పలబోతున్నామని.. అక్టోబర్ రెండు నాటికి అక్కడ చెత్త లేకుండా చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఈరోజు అహ్మద్, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైఫుద్దీన్, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మల్లెల దుర్గేష్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, టైలర్ సీనా, రామకృష్ణ, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

---

### వైసీపీ - దళిత వ్యతిరేకి, దళితుల పై కిరాతకానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునీ వారికీ న్యాయం చెయ్యాలి....రాష్ట్ర ఎస్ సి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గోళ్ళ చంటిబాబు

## జగన్మోహన్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

రంపచోడవరం ఆగస్టు 9(ఎల్లో సింగం ప్రతినిధి):
అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం రాష్ట్ర ఎస్ సి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గోళ్ళ చంటిబాబు మాట్లాడుతూ కలియుగ వేంకటేశ్వర స్వామి కొలువైన పవిత్రమైన తిరుమల తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో వైసీపీ అనుచరులు ఒక దళిత యువకుడిపై చేసిన క్రూరమైన దాడిని ఖండిస్తున్నామన్నారు. ఈ దాడి కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దౌర్జన్యం మాత్రమే కాదు, ఇది దళిత సమాజం మీద వైసీపీ నాయకత్వం చూపిస్తున్న దమనకాండకు నిదర్శనమని తెలియజేసారు. తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి కార్యాలయంలో వైసీపీ రౌడీలు ఒక దళిత యువకుడిని బంధించి, స్పృహ కోల్పోయే వరకు క్రూరంగా కొట్టారు. ఈ దారుణ ఘటనను వీడియో తీసి, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ, బాధితులను భయపెడుతున్నారు. ఈ దారుణమైన ఘటన పుణ్యక్షేత్రమైన తిరుపతిని అపవిత్రం చేయడమే



కాక, భూమన కరుణాకర్ రెడ్డి రౌడీయిజంతో సమాజంలో భయాందోళనలను సృష్టిస్తున్నాడ నడానికి స్పష్టమైన ఆధారం. తెల్లారి లేస్తే రౌడీయిజం చెయ్యడం... ప్రెస్ మీట్లు పెట్టి శుద్ధపూస స్టేట్మెంట్స్ ఇవ్వటం ఇదే భూమన నైజం... పరమ పవిత్రమైన తిరుమల తిరుపతిలో రౌడీయిజం చేస్తూ తిరుమల పవిత్రత దెబ్బతీసే కుట్ర నిత్యం చేస్తూనే ఉంటాడు. మాస్క్ అడిగిన పాపానికి ఏకంగా అధినేత ఒక డాక్టర్ని పొట్టన పెట్టుకున్నాడు ఆ పార్టీలో ఒకడేమో దళితుడిని చంపి డోర్ డెలివరీ చేస్తాడు...ఇంకొకడు గుండు కొట్టిస్తాడు. వైసీపీ ఒక దళిత వ్యతిరేక పార్టీ... అధికారంలో ఉన్నప్పుడు దళితుల మీద దమనకాండ కొనసాగించారు, అధికారం కోల్పోయిన అదే తీరు కొనసాగిస్తున్నారు.. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. భూమన కరుణాకర్ రెడ్డి లాంటి వారి రౌడీయిజం, అక్రమాలను సహించే ప్రసక్తే లేదు. కూటమి ప్రభుత్వం ఎవరినీ వదిలిపెట్టదు, న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకుంటుంది. తిరుమల పవిత్రతను కాపాడేందుకు, సమాజంలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుంది. ఈ కిరాతకానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, న్యాయం జరిగేలా చూడాలని సీఎం చంద్రబాబు గారిని,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారిని రాష్ట్ర ఎస్ సి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి తెలియజేసారు..

---

### సుపరిపాలనలో తొలి అడుగు - సమీక్షా సమావేశం



విజయనగరం ఎల్లో సింగం న్యూస్
నియోజకవర్గం లో నిర్వహిస్తున్న "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించడం మరియు టీడీపీ యాప్ లో అప్లోడ్ చేస్తున్న వివరాల ప్రగతిపై ఈరోజు శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు క్లస్టర్ ఇంచార్జిలతో వారి క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రతి గ్రామం, ప్రతి డివిజన్‌లో ప్రజలతో నేరుగా మమేకమవుతూ, అవసరమైన సేవలను సమర్థవంతంగా అందించే విధంగా శ్రేణులు అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్‌ల అభిప్రాయాలు, ఎదురవుతున్న సవాళ్లు పరిష్కార మార్గాలపై లోతుగా చర్చించారు.

---

## నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ, ఆగస్టు 09, ఎల్లో సింగం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి సీఎం సహాయ నిధి చెక్కులను 58 మంది లబ్ధిదారులకు 36,07,979 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం నందిగామ నియోజకవర్గంలోని ప్రజలకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రభుత్వం చూపిస్తున్న నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. సీఎం సహాయ నిధి పథకం ద్వారా, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తులకు వైద్యం, విద్య మరియు ఇతర అత్యవసర అవసరాల కోసం ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ సందర్భంగా



తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు ఒక వరం వంటిది. ఈ పథకం ద్వారా నందిగామ నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు సహాయం అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే మా లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమములో లబ్ధిదారులు ,కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

---

### రక్షాబంధన్ సందర్భంగా పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు.



విజయనగరం నియోజకవర్గం ఎల్లో సింగర్ న్యూస్
రక్షాబంధన్ సందర్భంగా శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు.

# బీసీల ఆత్మగౌరవం కాపాడే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ...

## శౌంఠి శివరామ ప్రసాద్ గౌడ్

**రంపచోడవరం, ఆగస్టు 9: (ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి)**
శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శౌంఠి శివరామ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల ఆత్మ అభిమానాన్ని, ఆత్మ గౌరవాన్ని కాపాడే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మాత్రమేనని, బీసీలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి బాటలో నడిపించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 34% రిజర్వేషన్ కల్పించడం ద్వారా తొలిసారిగ రాజకీయ అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకె దక్కిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి రుణాలు ఇచ్చి, బిసి లను పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు ఎం ఎస్ ఎం ఈ . పరిశ్రమల్లో సబ్సిడీలు అందించి బీసీలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేసిందని అన్నారు.చంద్రబాబు గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా చేనేతలకు 200,500 యూనిట్లు ఉచిత కరెంట్ అమలు చేశారని, నాయి బ్రాహ్మణుల సెలూన్లకు 150 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేశారని, దేవాలయాల్లో పనిచేసే నాయి బ్రాహ్మణులకు గౌరవ వేతనం 25వేలకు పెంచారని, దేవాలయ కమిటీల్లో నాయి బ్రాహ్మణునికి తప్పనిసరిగా చోటు కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారని, కల్లుగీత కులాలకు మద్యం షాపుల్లో 10 శాతం షాపులు కేటాయించారని, 10% బారుషాపుల్లో 50% సబ్సిడీ ఫీజు తో అవకాశం కల్పించారని, కల్లుగీత పై ఆధారపడిన కార్మికులకు నీరా కార్పొరేషన్ ఏర్పాటు చేసి, త్వరలోనే నిర్దిష్టమైన విధివిధానాలు తీసుకువస్తారని, బీసీలకు అండ.. తెలుగుదేశం పార్టీ జెండా అనే నినాదంతో ఎన్నికల సమయంలో 50 సంవత్సరాలు దాటిన వారికి 4000 రూపాయలు పెన్షన్ అమలు చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు గారు బీసీలకు 34 శాతం రిజర్వేషన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుందని తెలిపారు.గత జగన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో బీసీల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, బీసీలకు అందవలసిన 75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించారని, బీసీలు అనుభవిస్తున్న 34% రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించి, తద్వారా సుమారు 16,800 మంది బీసీలను రాజకీయ పదవులకు దూరం చేశారని, కుల కార్పొరేషన్ లను జగన్ రెడ్డి నిర్వీర్యం చేశాడు అన్నారు.చంద్రబాబు నాయుడు గారికి, తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నుముకగా పనిచేస్తారని, బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగే విధంగా చంద్రబాబు గారు పని చేస్తారని తెలిపారు. జగన్ రెడ్డి, వైసీపీ నాయకుల మాయమాటలు నమ్మవద్దని,బిసి లు జగన్ రెడ్డి ని నమ్మి ఒక్కసారి అధికార మిచ్చినందుకే రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశాడని, జగన్ రెడ్డిని, వైసీపీ నాయకులను రాష్ట్రం నుండి తరిమి కొడితేనే బీసీలు బాగుపడతారని అన్నారు.మంత్రివర్యులు, రాష్ట్ర బీసీ




ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర గారి ఆదేశాల మేరకు, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి గారి సూచన మేరకు ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు రంపచోడవరం మరియు అన్ని నియోజకవర్గాల్లో బీసీలను కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ,అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా

# సర్వే నివేదికల ఆధారంగా మాపై ఒత్తిళ్లు తేవడం తగదు!

**- ప్రభుత్వం దయచేసి అర్థం చేసుకోవాలి**

**-'దీపం-2' కింద ఇప్పటికే 2 కోట్ల సిలిండర్లు డోర్ డెలివరీ చేశాం**

**-ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి**



**విజయవాడ, ఆగస్టు 9:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'దీపం-2' పథకం కింద ఇప్పటి వరకు 2 కోట్ల గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు డోర్ డెలివరీ చేసినట్లు ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో ఈ పథకాన్ని మరింత విజయవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా వున్న 1200 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లంతా ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుస్తామని ప్రకటించారు. గ్యాస్ సిలిండర్ల డోర్ డెలివరీ విషయంలో ఎదురవుతున్న సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ తమ అసోసియేషన్ ముఖ్య నాయకులతో ప్రత్యేకంగా చర్చించారని, ఈ సందర్భంగా తమ సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని శ్రీనాథెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 'ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా వినియోగదారుల అభిప్రాయాలను సేకరించడం, ఆ నివేదికల ఆధారంగా అన్ని జిల్లాల్లో అధికారులు ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లపై ఒత్తిడి తెస్తుండటంతో మా వర్క్ ఫోర్స్ పై ప్రతికూల ప్రభావం పడుతోంది. జిల్లాల్లో అధికారుల ఒత్తిళ్లు ఇలాగే కొనసాగితే గ్యాస్ సిలిండర్ల డోర్ డెలివరీ విధానం ఇబ్బందుల్లో పడే ప్రమాదం వుంది. అప్పుడు వినియోగదారులే స్వయంగా గోడౌన్ల వద్దకు, లేదా డెలివరీ ఆటోల వద్దకు వచ్చి సిలిండర్లను తీసుకువెళ్లాల్సి రావచ్చు. ప్రభుత్వం దయచేసి ఈ పరిస్థితిని అర్థం చేసుకోవాలి' అని ఆయన కోరారు. తమ సమస్యల పట్ల కమిషనర్ సానుకూలంగా స్పందించారని ప్రకటనలో శ్రీనాథ్ రెడ్డి వివరించారు.

# అధిక వడ్డీల విషయంలో ఎంతటి వారైనా ఉపేక్షించవద్దు

**- వన్ టౌన్ సీఐ వెంకటేశ్వర్లుకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన**

**- ఎమ్మెల్యే దగ్గుపాటితో నూతన సీఐ మర్యాదపూర్వక భేటి**



వన్ టౌన్ పరిధిలో అధిక వడ్డీలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని.. వీటి విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని నూతన సీఐ వెంకటేశ్వర్లుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం వన్ టౌన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేను క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా అయ్యారు. ఈ సందర్భంగా వన్ టౌన్ పరిధిలో ఇటీవల జరుగుతున్న పలు అంశాల గురించి చర్చించారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ వద్దని ఎమ్మెల్యే సీఐకి సూచించారు. వన్ టౌన్ లో విధులు కాస్త కష్టతరంగా ఉంటాయని రాజకీయపరంగా ఎలాంటి ఒత్తిళ్లు మీకు ఉండవన్నారు. ముఖ్యంగా ఇటీవల అధిక వడ్డీల పేరుతో మధ్యతరగతి వర్గాల వారిని వేధిస్తున్నారని.. వీటి విషయంలో కఠినంగా వ్యహరించాలని ఎమ్మెల్యే సూచించారు. బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే వారిపై చర్యలు ఉండాలన్నారు. ఇందులో ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించవద్దన్నారు. తమ వైపు నుంచి పోలీసులకు పూర్తి సహకారం ఉంటుందని.. స్వేచ్ఛగా పని చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు...

# మదనపల్లి అక్కచెల్లెమ్మలకి జన్మజన్మలకి రుణపడి ఉంటా

## ఎమ్మెల్యే ఎం షాజహాన్ బాషా



**మదనపల్లి, ఆగస్టు 08/(ఎల్లో సింగం)**
ఈరోజు రక్షాబంధన్ పండుగ సందర్భంగామదనపల్లి నియోజక వర్గ మహిళలు పెద్ద ఎత్తున రాఖీ కడుతూ ఎమ్మెల్యే కి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు అక్కచెల్లెమ్మ అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అక్షంతలతో దీవించిన గౌరవ మదనపల్లి శాసనసభ్యులు శ్రీ ఏం షాజహాన్ భాష ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు...

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి వినతి...



**కుప్పం ఆగస్టు 09/ (ఎల్లో సింగం**
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న బోధన మరియు బోధనేతర సిబ్బందికి వెంటనే బదిలీలు చేపట్టాలని ప్రభుత్వ కళాశాల అధ్యాపక సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాఘవరెడ్డి మరియు సంఘ సభ్యులు శుక్రవారం శాసనమండలి సభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ... అన్ని ప్రభుత్వ శాఖల్లో ఏప్రిల్ ,మే నెలలోనే బదిలీలను పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సిబ్బందికి ఇప్పటివరకు బదిలీలు నిర్వహించకపోవడం వల్ల సిబ్బంది అందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వెంటనే బదిలీలు నిర్వహించేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల రీడిసిగ్నేషన్ను ఆమోదించి అమలు చేయాలని కోరారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జీవో నెంబర్ 42ను వెంటనే రద్దు చేసేలాగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల రీడిసిగ్నేషన్ను ఆమోదించి అమలు చేయాలని కోరారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జీవో నెంబర్ 42ను వెంటనే రద్దు చేసేలాగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించే విధంగా వెంటనే చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కంచర్ల శ్రీకాంత్ హామీ ఇచ్చారు. దీనిపట్ల ప్రభుత్వ కళాశాలల అధ్యాపక సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాఘవరెడ్డి, సంఘ సభ్యులు... నందీశ్వరయ్య, శ్రీనివాసులు, బాలాజీ, వెంకటేష్, మాధవి, నారాయణమూర్తి తదితరులు కంచర్ల శ్రీకాంత్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# నా విజయంలో అక్క, చెల్లెమ్మల పాత్ర ఎంతో ఉంది

## రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

- ఎమ్మెల్యే నివాసంలో రాఖీ కట్టిన సోదరీమణులు
- అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు
- ఎమ్మెల్యే దగ్గుపాటికి రాఖీ కట్టేందుకు పెద్ద ఎత్తున వచ్చిన మహిళలు

నా విజయంలో మహిళల పాత్ర చాలా కీలకంగా ఉందని వారు ఎంతో చైతన్యం ఓటు వేసి నన్ని గెలిపించారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ నాలుగేళ్లలో వారికి అన్ని విధాలుగా మేలు చేసే విధంగా పని చేస్తానని రక్షా బంధన్ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యేకు రాఖీ కట్టేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావడంతో సందడి వాతావరణం కనిపించింది. ముందుగా ఎమ్మెల్యే నివాసంలో తన సోదరీమణులు ప్రతిమ, నిత్యలు రాఖీలు కట్టి, స్వీట్ తినిపించి అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు బ్రహ్మకుమారీలు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. తెలుగు మహిళలు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అందరితో ఆప్యాయంగా మాట్లాడుతూ పలు అంశాల గురించి చర్చించారు. ఈసందర్భంగా ఆయన అర్బన్ నియోజక వర్గం లోని మహిళ లందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన ఎన్నికల్లో మహిళలు నన్ని దీవించి భారీ మెజార్టీతో గెలిపించారని.. వారికి రుణపడి ఉన్నానన్నారు. వారికి ఏ కష్టం ఉన్నా




ఎలాంటి సమస్య ఉన్నా తదృష్టికి తీసుకు రావాలన్నారు. అర్బన్ నియోజకవర్గంలో మహిళల భద్రత, ప్రశాంత వాతావరణం చాలాముఖ్యమన్నారు. దీనికి అనుగుణంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో వారికి మేలు చేసే విధంగా పని చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

# ఉద్యోగ నియామకాల చట్టం చేస్తామని సీఎం హామీ

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేపీసీ బృందం.

రంపచోడవరం (పాడేరు) ఆగస్టు 9 (ఎల్లో సింగం ప్రతినిధి)

:ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అల్లూరి జిల్లా పాడేరు పర్యటన సందర్భంగా లగిసిపల్లి గ్రామంలో ఎలిపేడ్ వద్ద ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ రామారావు దొర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖిశేషాద్రి కలిసి వినతిపత్రం అందజేశారు. జీవో నెంబర్ 3 రద్దుతో షెడ్యూల్ ప్రాంతం ఆదివాసులకు జరిగే నష్టాన్ని నివారించడానికి షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని, మెగా డీఎస్సీ పోస్టులను స్థానిక ఆదివాసులతో భర్తీ చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి వినతిని స్వీకరించిన సీఎం చంద్రబాబు గారు ఉద్యోగ నియామకల చట్టం చేయడానికి కావలసిన కసరత్తు జరుగుతుందని, న్యాయపరమైన అవరోధాలు అధిగమించిన తరువాత చట్టం చేస్తామని హామీ ఇచ్చారు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకల చట్టం చేయడానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి గారిని ఆదివాసి జేఏసీ ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ పడాల్



%ూ×ూజుఖీ% స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, సోమేలీ సింహాచలం %ూ×ూజుఖీ% స్టేట్ ఆర్గనైజర్, మసాడా ఈశ్వరరావు, కేశవ్ మాస్టారు అనంతగిరి కన్వీనర్ అంజీరావు, వినోద్ గిరిజన విద్యార్థి సంఘం నాయకులు, కిరసాని కిషోర్, మణుగురి బాబూజీ ముఖ్యమంత్రిని కలిశారు.

## యానాది సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం

కుప్పం , ఆగస్టు 09/ (ఎల్లో సింగం)



ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని యానాది సేవా సంఘం కుప్పం నియోజకవర్గంలో ఘనంగ నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు డాక్టర్ సురేష్‌బాబు మున్సి పల్ అధ్యక్షుడు రాజ్ కుమార్ , కౌన్సిలర్ ఫోర్ లీడర్ జిమ్ దాము మరియు జాకీర్ భాష ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ , రాష్ట్ర ఎరుకుల ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం , యానాది సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షులు వెంకటపతి , చందమామల కోటయ్య మరియు కె ఎస్ కన్నయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు, యానాది సంఘం మహాకూటమి, చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం ఆర్ కృష్ణప్ప యానాది సంఘం. కుప్పం నియోజకవర్గం ప్రెసిడెంట్ మరియు యానాది పురం గాంధీ మాజీ వార్డ్ నెంబర్ దోలగుట్ట ఎల్ వెంకటపతి వార్డ్ నెంబర్ మురుగన్ దూలగుట్ట కుప్పం మున్సిపాలిటీ రాజేంద్ర, ము మురుగన్ టాకీస్ వీధి శ్రీనిధి మాక్స్ ప్రెసిడెంట్ వెంకటరమణ శ్రీనిధి మహిళా అధ్యక్షులు శశికళ ,వి. నారాయణ యానాది సంఘం కుప్పం నియోజకవర్గ వేపూరు మారెప్ప కంగుంది కృష్ణప్ప మరియు గీత రామకుప్పం జేజప్ప ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## చంద్రగిరి నియోజకవర్గ సోదరీమణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు...!

### మీ సోదరుడిగా, మీ కుటుంబంలోని ఒక సభ్యుడిగా నేను ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటాను...!

తిరుపతి రూరల్ మండలం ఆగస్టు 9/ఎల్లో సింగం

ప్రియమైన చంద్రగిరి నియోజకవర్గ ప్రజలందరికీ, ముఖ్యంగా నా సోదరీమణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు. ఈ పవిత్రమైన పండుగ సందర్భంగా మీ అందరి నుంచి నాపై చూపించిన ప్రేమ, అనురాగం నా హృదయాన్ని ఆనందంతో నింపింది. ఈ రోజు నాకు రాఖీలు కట్టిన ప్రతి సోదరికి, సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. రాఖీ పండుగ అనేది కేవలం రక్షణ, ప్రేమ, నమ్మకాలకు ప్రతీక మాత్రమే కాదు, సోదర బంధానికి ప్రతీక... మీ సోదరుడిగా, మీ కుటుంబంలోని ఒక సభ్యుడిగా నేను ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటాను. ఏ సమస్య వచ్చినా, ఏ కష్టం కలిగినా నేను మీకు అండగా ఉంటానని ఈ పండుగ రోజున మాట ఇస్తున్నాను. మీ క్షేమమే నాకు ముఖ్యం. మీరంతా సంతోషంగా, సురక్షితంగా ఉండాలని



మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీ ఆత్మీయ సోదరుడు,పులవర్తి నాని,

## ఘనంగా రాఖీ పండుగ...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...

అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల బంధానికి ప్ర త్యేక ఈ రాఖీ పండుగ. తమ సోదరులు ఎప్పు డు సంతోషంగా ఉండా లని కోరుకుంటూ ఈ పండుగ రోజున సోదరీ మణులు రాఖీ కట్టి మి ఠాయిలు తినిపించి ఆశీర్వాదం తీసుకుంటా రు.అలాగే తమ సోదరీ మణులకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాము అనేదే ఈ రాఖీ పండుగ ముఖ్య ఉద్దేశం...

# అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ ....

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....

రాఖీ పౌర్ణమి పండుగ సంబరాలు బొబ్బిలి పట్టణ, గ్రామాల్లో ఉత్సా హంగా జరిగాయి. బుడి బుడి అడుగుల చిన్నా రులు అన్నదమ్ములకు రాఖీలు కట్టి,అన్నదమ్ములకు రాఖీలు కట్టి, తీపి మాట లు చెబుతూ, మిఠాయి లు తినిపించి తమ సం తోషాన్ని పంచుకున్నా రు.ఆడబిడ్డలు ఆనందం తో రాఖీలు కట్టగా, అన్న దమ్ములు వారికి బహు మతులు అందించి తమ ప్రేమను చాటారు. ఇళ్ల



ల్లో, సామాజిక కేంద్రాల్లో రాఖీ రాఖీలు కట్టగా, అన్న దమ్ములు వారికి బహు మతులు అందించి తమ ప్రేమను చాటారు. ఇళ్ల ల్లో, సామాజిక కేంద్రాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి.తల్లిదండ్రులు పిల్లలతో కలిసి అను బంధాన్ని ముచ్చటించు కున్నారు. చెల్లెమ్మలు ప్రేమతో కట్టిన రాఖీలు అన్నల మానసిక బలా న్ని పెంచాయంటూ తల్లి దండ్రుల్లో ఆ చిరునవ్వు లు కనిపించాయి...

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in